RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక
The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 | సంచిక : 34 | ఆదివారం 10.5. 2026 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్ | పేజీలు :8 | వెల: 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292




## పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారి

కోల్‌కతా, మే 9:(తెలంగాణ వాణి)

పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. అగ్నిమిత్ర పాల్, దిలీప్ ఘోష్, అశోక్ కిర్తానియా, నిశిత్ ప్రామాణిక్, క్షుదిరామ్ టుడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు పాల్గొన్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. బీజేపీ 207 స్థానాల్లో ఘన విజయం సాధించింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 80 సీట్లకే పరిమితం అయింది. సువేందు అధికారి రెండు చోట్ల పోటీ చేశారు. నందిగ్రామ్, భవానీపూర్ నుంచి ఆయన బరిలో నిలిచారు. భవానీపూర్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కావటం విశేషం. సువేందు భవానీపూర్‌లో మమతాపై 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు.

## హైదరాబాద్‌కు చేరుకున్న తమిళనాడు ఎమ్మెల్యేలు..



హైదరాబాద్ (తెలంగాణ వాణి)

తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుపై కొనసాగుతున్న ఉత్కంఠ ఇప్పుడు తెలంగాణ గడ్డకు చేరింది. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో, తమ ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అప్రమత్తమైంది. ఇందులో భాగంగా ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలందరినీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు తరలించారు. తమిళనాడులో కొత్త ప్రభుత్వం కొలువుదీరే వరకు ఈ ఎమ్మెల్యేలందరూ హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ రిసార్ట్‌లో బస చేయనున్నారు. ఇప్పటికే నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే (ఎఖ) పార్టీకి కాంగ్రెస్ అధికారికంగా మద్దతు ప్రకటించింది. తమిళనాడులో మెజారిటీ నిరూపించుకోవడానికి ఒక్కో ఎమ్మెల్యే మద్దతు అత్యంత కీలకంగా మారింది. ఈ క్రమంలో ఇతర పార్టీలు తమ ఎమ్మెల్యేలకు గాలం వేసే అవకాశం ఉందన్న ఆందోళనతో కాంగ్రెస్ అధిష్టానం ఈ 'క్యాంప్ రాజకీయం' మొదలుపెట్టింది. తమిళనాడులో ఉత్కంఠ.. తెలంగాణలో నిఘా.. ప్రస్తుతం తమిళనాడులో ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ లేకపోవడం, ఐయూఎంఎల్ వంటి పార్టీలు మద్దతు ఉపసంహరించుకోవడం వంటి పరిణామాలతో కాంగ్రెస్ జాగ్రత్త పడుతోంది. విజయ్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు కావడానికి అవసరమైన సంఖ్యాబలాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా ఎమ్మెల్యేలను ఇక్కడికి తరలించినట్లు సమాచారం. లోక్‌భవన్‌లో ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ పూర్తి అయ్యి, బలపరీక్ష ముగిసే వరకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు హైదరాబాద్‌లోనే ఉంటారని తెలుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉండటంతో, ఇక్కడ తమ ఎమ్మెల్యేలకు పూర్తి రక్షణ ఉంటుందని ఆ పార్టీ భావిస్తోంది. మొత్తానికి తమిళ పీఠం దక్కించుకోవడానికి జరుగుతున్న ఈ చదరంగంలో హైదరాబాద్ ఇప్పుడు ప్రధాన కేంద్రంగా మారింది.

## దేశం మొత్తం తిరుగుతా.. మోడీని ఎండగడతా

హైదరాబాద్ (తెలంగాణ వాణి)

ప్రధాని మోడీ తెలంగాణ పర్యటనపై ప్రభుత్వ సలహాదారు వీ.హనుమంతరావు కీలక ప్రకటన చేశారు. జనగణనలో భాగంగా బీసీ కులగణననూ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వీహెచ్ నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. హైదరాబాద్ అంబర్‌పేటలోని తన నివాసంలో ఉదయం పదిన్నర గంటల నుంచి ఆయన దీక్ష మొదలెట్టారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ.. జనగణనలో బీసీల కాలం మెన్షన్ చేయాలి. బీసీ జనం పెరుగుతున్నారు.. జనగణన ద్వారా మాకు న్యాయం చేయాలి. ఎస్సీ, ఎస్టీల న్యాయం చేస్తున్నారు.. బీసీలు మీకు కనబడటం లేదా? అని ప్రశ్నించారు. మోడీకి రెండు లెటర్స్ రాశాము.. వాటికి జవాబు చెప్పాలి. బీసీలపై నిర్ణయం తీసుకున్న తర్వాతే మోడీ తెలంగాణకు రావాలి. బీసీలకు న్యాయం జరగాలి.. ఉద్యోగాలు రావాలి.. మోడీ నిర్ణయం తీసుకునేలా తెలంగాణ బీజేపీ ఎంపీ ఒత్తిడి చేయాలని. దేశాన్ని ముక్కలు చేయాలనే ఉద్దేశంతో బీజేపీ, మతపరంగా ముందుకు వెళ్తోంది. మహిళా రిజర్వేషన్లలోనూ బీసీలకు కోట ఇవ్వలేదు.. దీనిపై మా కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్లో కొట్లాడారు.. తరచూ బీసీని అని చెప్పుకునే మోడీ నా ప్రశ్నలకు సమాధానం చెప్పిన తర్వాతనే తెలంగాణలో అడుగుపెట్టాలి. లేకపోతే దేశం మొత్తం తిరిగి మోడీని, బీజేపీని ఎండగడతా అని వీహెచ్ కీలక ప్రకటన చేశారు.




- మూడోసారి బాధ్యతలు చేపట్టాక ప్రధాని తొలి పర్యటన
- హెచ్ఐసీసీలో అధికారిక కార్యక్రమాలు
- పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ

హైదరాబాద్ (తెలంగాణ వాణి)

ప్రధాని నరేంద్ర మోడీ రేపు హైదరాబాద్‌కు రానున్నారు. మూడోసారి పీఎంగా బాధ్యతలు చేపట్టాక రాష్ట్రంలో తొలిసారి పర్యటించనున్నారు. ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల్లో పాలుపంచుకోనున్నారు. పశ్చిమబెంగాల్‌లో విజయంతో ఉత్సాహంగా ఉన్న బీజేపీ నాయకులు.. ప్రధాని పర్యటనను విజయవంతం చేయడానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. అంతకుముందు హెచ్ఐసీసీలో దాదాపుగా రూ.8 వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రధాని పాల్గొననున్నారు.

**అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..**

జహీరాబాద్ ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలో రూ.2,360 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు రూ.3,175 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న గూడెబెల్లూర్-మహబూబ్ నగర్ జాతీయ రహదారి పనులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. రూ.611 కోట్లతో మల్లాపూర్ వద్ద ఏర్పాటు చేయనున్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ టెర్మినల్‌కు శంకుస్థాపన చేయడంతో పాటు రూ.1,243 కోట్లతో చేపట్టనున్న కాజీపేట-విజయవాడ ట్రిపులింగ్ పనులను జాతికి అంకితం చేయనున్నారు. రూ.200 కోట్లతో వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేసిన పీఎం మిత్ర మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు సైతం శంకుస్థాపన చేయనున్నారు.

**పకడ్బందీ ఏర్పాట్లు..**

మోడీ పర్యటనకు అధికారులు, పోలీసులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ప్రొటోకాల్ పరంగా ప్రధానికి చేయాల్సిన ఏర్పాట్లపై సీఎస్ రామకృష్ణారావు సమీక్షించి పలు సూచనలు చేశారు. పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నందున, అక్కడికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాని పర్యటన, పరేడ్ గ్రౌండ్ సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు చర్యలు చేపట్టాయి. కమిటీలు వేసుకొని, వివిధ స్థాయిల నాయకులకు బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ వ్యాప్తంగా కటౌట్లు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఇదిలాఉంటే.. ప్రధాని దృష్టిలో పడేందుకు నాయకులు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు.

**ప్రధాని పర్యటన ఇలా..**

-కర్ణాటక నుంచి తెలంగాణకు వస్తున్న ప్రధాని ఆదివారం మధ్యాహ్నం 2.50 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్ట్‌కు చేరుకుంటారు.
-అక్కడి నుంచి హెలీకాప్టర్‌లో హెచ్ఐసీసీకి చేరుకుంటారు.
-మధ్యాహ్నం 3.30 నుంచి 4 గంటలకు హెచ్ఐసీసీలో పలు కార్యక్రమాలు, శంకుస్థాపన, ప్రారంభోత్సవ శిలాఫలకాలను ఆవిష్కరించి కొద్దిసేపు ప్రసంగిస్తారు.
-సాయంత్రం 4.10 గంటలకు హైటెక్ సిటీ ప్రాంతంలో నిర్మించిన సింధూ ఆస్పత్రిని ప్రారంభిస్తారు.
-5.10 గంటలకు హెలీకాప్టర్ ద్వారా బేగంపేట ఎయిర్ పోర్ట్‌కు చేరుకుంటారు.
-అనంతరం 6.30 నుంచి 7.30 గంటల వరకు పరేడ్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగసభలో పాల్గొని ప్రసంగిస్తారు.
రాత్రి 7.40 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో గుజరాత్‌లోని జామ్‌నగర్ ఎయిర్ పోర్ట్‌కు బయలుదేరుతారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదు!

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదైనట్లు తెలుస్తోంది. 17 సంవత్సరాల బాలికకు ఆల్కహాల్ తాగించి అత్యాచారం చేయించడంతో పేట్‌బషీరాబాద్‌లో కేసు నమోదైనట్లు సమాచారం. 17 ఏళ్ల బాలికకు బండి సంజయ్ కుమారుడు బలవంతంగా మద్యం తాగించి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడని తెలుస్తోంది. హైదరాబాద్ మొయినాబాద్ ఫామ్‌హౌస్‌తో పాటు మరో రెండు ప్రాంతాల్లో అత్యాచారానికి పాల్పడ్డాడని సమాచారం. దీంతో బాలిక రెండుసార్లు ఆత్మహత్యకు యత్నించింది. చివరకు నిన్న అర్ధరాత్రి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని తెలుస్తోంది. అయితే బండి సంజయ్ కుమారుడిపై కేసు నమోదు చేసేందుకు ముందుగా పోలీసులు నిరాకరించారు. దీంతో దాదాపు ఆరు గంటల పాటు అక్కడ హైడ్రామా కొనసాగింది. చివరకు బాధితురాలి నుంచి ఫిర్యాదు తీసుకుని.. బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది.



## కరీంనగర్‌లో బంద్..

కరీంనగర్:(తెలంగాణ వాణి)

పట్టణంలో శనివారం బంద్ కొనసాగుతోంది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై భాజపా దాడికి నిరసనగా కరీంనగర్ బంద్‌కు భారత రాష్ట్ర సమితి పిలుపునిచ్చింది. అయితే, బీఆర్ఎస్ బంద్‌కు కరీంనగర్ ప్రజలకు సంబంధమేంటని భాజపా ప్రశ్నించింది. బంద్‌ను అడ్డుకుంటామని హెచ్చరించింది. భాజపా, బీఆర్ఎస్ దాడులు వారి వ్యక్తిగత వ్యవహారమని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. పరస్పర భిన్న ప్రకటనల నేపథ్యంలో కరీంనగర్‌లో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు భారీగా మోహరించి ఎక్కడికక్కడ రాజకీయ పార్టీల కార్యకర్తలను అరెస్టు చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను గృహనిర్బంధం చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా బీఆర్ఎస్ శ్రేణులను ఉదయమే అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## తెలంగాణలో ప్రమాదకర స్థాయికి శాంతిభద్రతలు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



హైదరాబాద్ (తెలంగాణ వాణి)

సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలోని ప్రజల రక్షణ, భద్రత గాలిలో కలిసిపోయాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. శాంతిభద్రతలు ప్రమాదకర స్థాయికి పడిపోయాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న ఘోరమైన నేరాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ యంత్రాంగం మొత్తాన్ని రాజకీయ కక్షసాధింపులు, ప్రతిపక్ష నాయకులను వేధించడం కోసమే వాడుతున్నారని ఆరోపించారు. శాంతిభద్రతల క్షీణతపై బీఆర్ఎస్ ప్రతినిధి బృందం డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తున్న సమయంలోనే.. అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే హైదరాబాద్‌లోని ప్రశాంత్‌నగర్‌లో రిటైర్డ్ డీజీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రాయ్ భార్య అత్యంత దారుణంగా హత్యకు గురవ్వడం దిగ్భ్రాంతికరమని పేర్కొన్నారు. అంతేకాకుండా సికింద్రాబాద్‌లో నడిరోడ్డుపై ఒక యువకుడిని అతి దారుణంగా కత్తితో పొడిచి చంపిన ఘటన నగరాన్ని ఉలిక్కిపడేలా చేసిందని, ఇది సామాన్య పౌరుల్లో పెరుగుతున్న అభద్రతా భావానికి అద్దం పడుతున్నదని ఆరోపించారు. నేరాల నివారణ, ప్రజా భద్రతపై దృష్టి పెట్టాల్సిన పోలీస్, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ తీరును విమర్శించే సోషల్ మీడియా గొంతులపై అక్రమ కేసులు బనాయించేందుకు వాడుకుంటున్నదని ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలు భారీగా పెరిగినట్లు ఎన్సీఆర్బీ నివేదికలు చెబుతున్నాయని.. ఇది ప్రస్తుత ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. హోం శాఖను సైతం తన వద్దే పెట్టుకున్న సీఎం రేవంత్‌రెడ్డి.. ప్రజల ఆస్తిపాస్తులను, ప్రాణాలను రక్షించడంలో, శాంతిభద్రతలను కాపాడటంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాజకీయ వేధింపులు ఆపి, పోలీసింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. స్కైరూట్ ఏరోస్పేస్ 1 బిలియన్ డాలర్ల విలువను చేరుకోవడం తెలంగాణ పారిశ్రామిక, ఆవిష్కరణల విధానాలకు ఇది ఒక అద్భుతమైన నిదర్శనమని కేటీఆర్ కొనియాడారు. భారతీయ స్పేస్-టెక్ రంగంలో ఒక స్టార్టప్ యూనికార్న్ క్లబ్‌లో చేరడం ఇదే మొదటిసారి అని తెలిపారు. దశాబ్ద కాలంగా హైదరాబాద్‌లో పకడ్బందీగా నిర్మించిన ప్రపంచ స్థాయి ఎకో సిస్టమ్ వల్లే ఈ ఘనత సాధ్యమైందని పేర్కొన్నారు. టీ-హబ్ వంటి వేదికల ద్వారా డీప్-టెక్ ఆవిష్కరణలను ప్రోత్సహించాలనే దూరదృష్టి వల్లే, ఒక చిన్న ఆలోచనగా మొదలైన స్కైరూట్ ప్రయాణం నేడు అంతర్జాతీయ స్థాయికి చేరుకున్నదని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆవిష్కరణల కేంద్రమైన టీ-హబ్‌లో ప్రారంభమైన తొలి స్టార్టప్‌లలో స్కైరూట్ ఏరోస్పేస్ ఒకటి అని.. ఇంత తక్కువ సమయంలో ఈ అద్భుతమైన మైలురాయిని చేరుకోవడం, ప్రభుత్వ ప్రోత్సాహం ప్రైవేట్ సంస్థల వృద్ధిని ఎలా వేగవంతం చేస్తున్నదో చెప్పడానికి ఒక నమూనాగా నిలుస్తుందని కొనియాడారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తూ, టీ-హబ్‌లో ఎదిగిన స్కైరూట్ ఈ స్థాయికి చేరుకోవడం నిజంగా స్ఫూర్తిదాయకమని.. ఈ విజయం తెలంగాణలో అభివృద్ధి చేసిన మొత్తం ఎకోసిస్టమ్‌కు దక్కుతుందని పేర్కొన్నారు.

## ఆధునీకరణతో కొత్త సవాళ్లు.. ట్రాఫిక్ ఫ్రీ హైదరాబాదే లక్ష్యం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ (తెలంగాణ వాణి)

ఆధునీకరణ, వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సీఎం.. రాష్ట్రంలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా రోడ్లు, రవాణా వ్యవస్థ, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను ఆధునీకరించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరుగుతోందని.. దీనికి దీర్ఘకాలిక పరిష్కారాలు అమలు చేయాల్సిన సమయం వచ్చిందని సీఎం అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా హైదరాబాద్‌ను ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోందని వెల్లడించారు. ఇప్పటికే సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే శాశ్వత పరిష్కారం కాదని.. నగర రవాణా వ్యవస్థలో సమగ్ర మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ ట్రాన్స్‌పోర్ట్ మోడల్ అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సీఎం వెల్లడించారు. ఈ విధానం ద్వారా భూమి అడుగుభాగంలో అండర్‌పాస్‌లు, నేలపై సర్ఫేస్ రోడ్లు, పైభాగంలో ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ ఒత్తిడిని విభజించేలా చర్యలు తీసుకోవచ్చన్నారు. దీని ద్వారా నగరంలో వాహనాల రాకపోకలు మరింత వేగవంతమవడంతో పాటు ట్రాఫిక్ జామ్‌లకు చెక్ పెట్టే అవకాశం ఉంటుందని తెలిపారు. హైదరాబాద్‌ను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని రంగాల్లో ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తోందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## కేసీఆర్‌కు పేరొస్తుందని తుమ్మిడిహట్టి 'పేరిట నయా నాటకం'..

**మాజీ మంత్రి హరీష్ రావు**



సిద్దిపేట (తెలంగాణ వాణి)

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామిలపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. మేడిగడ్డ మూడు పిల్లర్లను మరమ్మతులు చేస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందని.. తుమ్మిడిహట్టి పేరిట నయా నాటకానికి తరలిపారని మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీష్ రావు మాట్లాడుతూ.. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి హయాంలోనే 150 మీటర్లకు మహారాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడడం పచ్చి అబద్ధమన్నారు. తమ్మిడిహట్టి నుంచి గ్రావిటీ ద్వారా నీళ్లు తెస్తామని మంత్రి జూపల్లి, 9:30 నుంచి సుందిళ్లకు నీళ్లు తెస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి, 9:30 నుంచి ఎల్లంపల్లికి నీళ్లు తెస్తామని సీఎం రేవంత్ రెడ్డి అవగాహన రాహిత్యంతో ఎవరికి తోచిన విధంగా వారు మతి లేని మాటలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. 150 మీటర్లకు నాటి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకుంటే తుమ్మిడిహట్టి వద్ద కాకుండా ప్రాణహిత వద్ద పనులు ఎందుకు ప్రారంభించారని సూటిగా ప్రశ్నించారు. తుమ్మిడి హట్టి వద్ద 150 మీటర్లకు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డికి లేఖ రాస్తానడం హాస్యాస్పదం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి రాజకీయాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవని అన్నారు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్ అన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ శోభాయాత్రను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**జైశ్రీరామ్..జై హనుమాన్ నామస్మరణతో మారు మోగిన ఆధ్యాత్మిక క్షేత్రం**



**వేములవాడ,మే 09 (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
హిందూ ధర్మ సంస్కృతిని కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పిలుపునిచ్చారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ పుణ్యక్షేత్రంలో హనుమాన్ పెద్ద జయంతి వేడుకలను పురస్కరించుకొని, హనుమాన్ దీక్షా సేవ సమితి ఆధ్వర్యంలో శనివారం శోభాయాత్రను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్, ఆంజనేయ స్వామి వారి చిత్రపటానికి పూజలు నిర్వహించి యాత్రను ప్రారంభించారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని,రాజరాజేశ్వర స్వామి దేవస్థానం తో పాటు అనుబంధ దేవాలయాలు అభివృద్ధి లక్ష్యంగా వెళ్లడం జరుగుతుందని,ప్రతి ఏటా కమిటీ సభ్యులు ఎంతో నిబద్ధతతో ఈ శోభాయాత్రను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. భక్తి భావం మనిషిలో క్రమశిక్షణను, సామాజిక స్పృహను పెంపొందిస్తుందని, ఇలాంటి పవిత్ర కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని హర్షం వ్యక్తం చేశారు. హనుమంతుడి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షిం చారు. అంతకుముందు, నగరేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆంజనేయ స్వామి వారికి పంచామృతాలు, క్షీరంతో శాస్త్రోక్తంగా అభిషేక ప్రక్రియను నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రారంభమైన శోభాయాత్ర జై శ్రీరామ్.. జై హనుమాన్ నామస్మరణతో వేములవాడ వీధులన్నీ మారుమోగిపోయాయి.భక్తుల జయజయధ్వానాలు, బాజాభజంత్రీల కోలాహలం మధ్య ఈ యాత్ర కన్నుల పండువగా సాగింది.?ఈ వేడుకల్లో ఆయన వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కౌన్సిలర్లు కొండ రాజశేఖర్,కొక్కుల బాలకృష్ణ, నాయకులు బోనాల శివ, మూడపెల్లి నాగరాజు, సనుగుల సత్యం,ఎడ్ల శ్రీనివాస్, గోపు రాజేశం, మరిగడ్డ లచ్చయ్య, పోతారం సాయి తదితరులతో పాటు హనుమాన్ దీక్ష సేవ సమితి సభ్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చారిత్రాత్మక పేరెడ్ గ్రౌండ్ సభను విజయవంతం చేయండి-రాజలింగు



**ధర్మారం :మే 09(తెలంగాణ వాణి )**
నేడు సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభకు నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీగా హాజరై విజయవంతం చేయాలని బాజపా మండల ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగు విలేకరుల సమావేశం లో తెలుపారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మోడీ తెలంగాణలో మొదటిసారిగా అడుగుపెడుతున్న తొలి పర్యటనలో బాగంగ ఈ సభకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని రాజలింగం తెలిపారు. ఈ సభతో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవిస్తాయని తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు అవసరమని రాజలింగం తెలిపారు. ఈ కార్యక్రమంలో బాజాప సీనియర్ నాయకులు నాడెం మల్లేశం, మల్యాల వెంకటేశం,కుంట రాజిరెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, మేడి మల్లేశం, భీమా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 15 తులాల బంగారం,నగదు భక్తురాలికి అప్పగించిన ఆలయ సిబ్బంది.

**హుస్నాబాద్ మే 09 (తెలంగాణ వాణి ఆర్ సి)**



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ గుడి ఆలయంలో నిజాయితీకి నిదర్శనమైన ఘటన చోటుచేసుకుంది. హుస్నాబాద్ పట్టణానికి చెందిన గంప మౌనిక అనే భక్తురాలు ఎల్లమ్మ జాతర సందర్భంగా ఆలయానికి వచ్చిన సమయంలో తన బ్యాగ్‌ను ఆలయ ప్రాంగణంలోమరిచిపోయింది.ఆ బ్యాగ్‌లో సుమారు 15 తులాల బంగారు ఆభరణాలు, రూ.15 వేల నగదు ఉన్నట్లుతెలిసింది. బ్యాగ్‌ను గుర్తించిన ఆలయ డైరెక్టర్లు, సిబ్బంది వెంటనే భద్రపరిచి సంబంధిత భక్తురాలిని గుర్తించి తిరిగి అప్పగించారు.అమూల్యమైన బంగారం, నగదు ఎలాంటి ఆశలు లేకుండా భద్రంగా అప్పగించిన ఆలయ డైరెక్టర్లు, సిబ్బందిపై భక్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు. వారి నిజాయితీకి స్థానికులు అభినందనలు తెలియ జేస్తున్నారు. తన బంగారు ఆభరణాలు, నగదును అప్పగించినందుకు భక్తురాలు గంప మౌనిక ఆలయ సభ్యులు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పోషకాహార పంపిణీ



**రాయికల్, మే 9 (తెలంగాణ వాణి):**
రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి సెలవులు సందర్భంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు 25 రోజులకు ఇంటికి సరుకులు బియ్యం పప్పు నూనె గుడ్లు పాలు బాలామృతం బాలామృతం ప్లస్ మురుకులు ఇంటికి ఇవ్వడం జరిగింది.0 నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు బరువులు తీయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ ఎండలు బాగా ఉన్నందున తల్లులు,పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎక్కువసార్లు నీరు కొబ్బరి నీరు తాగించవలెనని తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్,ఉపసర్పంచ్ ఇద్దం సుదీర్, సెక్రెటరీ మహేష్,వార్డు సభ్యులు,అంగన్వాడీ టీచర్లు జుంబర్తి జమున,బొడ్డుపల్లి రమాదేవి,మండల రిషిత, ఏఎన్ఎం జలజ,ఆశా కార్యకర్తలు నాగిరెడ్డి లత, సూర మమత, పడిగల లావణ్య, వివో ఏలు కవిత, రజియా,గర్భవతులు తల్లులు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో దేశ ప్రధాని మోదీకి బహిరంగ లేఖ విడుదల

- తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలు ఎక్కడ.
- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్.

**హుస్నాబాద్ మే 9 (తెలంగాణ వాణి ఆర్ సి)**
దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో అఖిల భారత యువజన సమాఖ్య సిద్దిపేట జిల్లా సమితి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. పదేళ్లుగా తెలంగాణ ప్రజలకు, యువతకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు మళ్లీ కొత్త హామీలతో ప్రజలను మోసం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజకుమార్ ఆరోపించారు.రేపు తెలంగాణ కు వస్తున్న నరేంద్ర మోదీకి బహిరంగ లేఖ ద్వారా సమాధానం అడుగుతున్నామని, సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని అనబేరి సింగిరెడ్డి అమరుల భవన్ లో జరిగిన సమావేశంలో బహిరంగ లేఖ విడుదల చేశారు.ఈ సందర్భంగా జనగాం రాజ్ కుమార్ మాట్లాడుతూ ఒకవైపు దేశ యువతకు నరేంద్ర మోడీ 2014 ఎన్నికల సమయంలో ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని




హామీ ఇచ్చారని,అయితే అధికారిక గణాంకాలు, నిరుద్యోగ సమస్య, ఖాళీ ప్రభుత్వ పోస్టులు, పెరుగుతున్న కాంట్రాక్టు విధానం నేపథ్యంలో ఆ హామీ పూర్తిగా ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు.అదే విధంగా తెలంగాణకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. 2014 విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన ప్రధాన హామీలను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదని, దీనిలో ప్రధానంగా బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ లేదు, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ లేదు, ఐటి, ఐఐఎం, గిరిజన విశ్వవిద్యాలయాల పూర్తి స్థాయి అభివృద్ధి లేదు, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా లేదు, తెలంగాణ యువతకు భారీ ఉపాధి అవకాశాలు లేవు,తెలంగాణ ప్రజల భావోద్వేగాలను ఉపయోగించుకుని రాజకీయ లాభాలు పొందడం తప్ప కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి చేసిందేమీ లేదని అన్నారు. భారత రైల్వేలో మ్యాన్ పవర్ రేషియోనాలియేషన్ 2026--27 పేరుతో 29,608 పోస్టులను తగ్గించే నిర్ణయం తీసుకోవడం దారుణమని, దేశ యువత భవిష్యత్తుతో, తెలంగాణ ప్రజల ఆశయాలతో కేంద్ర ప్రభుత్వం ఆటలు ఆడితే ఏఐవైఎఫ్ఊరుకోదని హెచ్చరించారు. ప్రజా వ్యతిరేక,యువత వ్యతిరేక విధానాలనుఉపసంహరించకపోతే ఆందోళనలు, నిరసనలు, ముట్టడులు తీవ్రతరం చేస్తామని అన్నారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బిచ్చల శ్రీనివాస్ వేల్పుల బాలమల్లు, చంద్రశేఖర్, యువ మహిళా నాయకురాలు తొందూరి రేవతి, లక్ష్మణ్,నూనె శ్రీకాంత్, సుంక రాజు, బేబీ నిహారిక తదితరులు పాల్గొన్నారు.

## జనగణనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల,మే 09 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**
దేశాభివృద్ధికి అవసరమైన ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో జనగణన అత్యంత కీలకమని ఈ ప్రక్రియలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని కలెక్టర్,ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద నిర్వహించిన జనగణన అవగాహన కార్యక్రమంలో గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్షేత్రస్థాయి ప్రచారం కోసం ప్రత్యేకంగా రూపొందించిన ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్,అనంతరం అంబేద్కర్ కూడలి నుండి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించిన 2కే వాక్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ సుదీర్ఘ విరామం తర్వాత దేశంలో జనగణన జరుగుతోందని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న తొలి జనగణన ఇదేనని పేర్కొన్నారు. ఈసారి జనగణనను పూర్తిస్థాయిలో డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జనగణన ప్రక్రియలో భాగంగా తొలిసారిగా 'స్వీయ గణన' విధానాన్ని ప్రవేశపెట్టామని, ఇది ఒక నూతన అధ్యాయమని అన్నారు. ప్రజలు తమ కుటుంబ వివరాలను పౌర సమాచార పోర్టల్ ద్వారా మొబైల్ నంబర్‌తో లాగిన్ అయ్యి కేవలం ఐదు నిమిషాల్లో 34 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ?స్వీయ గణన చేసుకునేందుకు ఆదివారం ఆఖరి రోజని ఈ అవకాశాన్ని









ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఒకవేళ స్వీయ గణన చేసుకోని పక్షంలో, సోమవారం నుండి ఎన్యూమరేటర్లు నేరుగా ఇంటింటికి వచ్చి వివరాలను సేకరిస్తారని అన్నారు. ఈ ప్రక్రియ కోసం అనుభవజ్ఞులైన సిబ్బందిని సూపర్ వైజర్లుగా, ఎన్యూమరేటర్లుగా నియమించి, వారికి ప్రత్యేక శిక్షణతో పాటు అధికారిక గుర్తింపు కార్డులను జారీ చేసినట్లు తెలిపారు.అదే సమయంలో ప్రజలు భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, జనగణన పేరుతో వచ్చే అనుమానిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,అధికారిక సిబ్బంది గుర్తింపు కార్డులపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా వారి పూర్తి వివరాలను ప్రభుత్వ వెబ్ సైట్‌లో సరిచూసుకోవచ్చని అన్నారు.ప్రతి పౌరుడు బాధ్యతగా ఈ ప్రక్రియలో పాల్గొని దేశాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసా చారి, మున్సిపల్ కమీషనర్ ఖదీర్ పాషా, జిల్లా అధికారులు అఫ్జల్ బేగం, సౌజన్య, లక్ష్మీరాజం, స్వప్న, తహసీల్దార్ జయంత్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, ఎస్ ఓ సంపత్ మరియు జనగణన సూపర్ వైజర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వీయ గణనలో పాల్గొనాలి.. జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**జగిత్యాల:మే 9(తెలంగాణ వాణి ప్రతినిధి)**
స్వీయ జనగణనలో రేపు అనగా 10 న ఒక్క రోజే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ వివరాలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. 2027 జనగణనలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా స్వీయ గణన చేసుకునేందుకు ఈ నెల 10వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉన్నదని తెలిపారు. ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునే ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని dŸÖº+#s ÁT.https://se.census.gov.in? అనే వెబ్‌సైట్ ద్వారా ఇంటి వద్ద నుండే సులభంగా స్వీయ గణన




నమోదు చేసుకోవాలని అన్నారు. మొబైల్ ఫోన్ ద్వారానే ఈ ప్రక్రియ పూర్తి సులభంగా నమోదు చేయవచ్చని, నచ్చిన భాషను ఎన్నుకొని వివరాలు నమోదు చేయాలని తెలిపారు. గత నెల 26వ తేదీ నుండి ప్రారంభమైన స్వీయ గణన ఆన్లైన్ నమోదు కార్యక్రమం ఈ నెల 10వ తేదీతో ముగుస్తుందని అన్నారు.జనగణన ప్రక్రియలో భాగంగా స్వీయ గణన, అనంతరం గృహాల లెక్కింపు, తదుపరి పూర్తి జనగణన నిర్వహిస్తారని వివరించారు. ఈ నెల 11వ తేదీ నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి హౌస్ లిస్టింగ్ చేపడతారని తెలిపారు.దేశ ప్రణాళిక, భవిష్యత్ అభివృద్ధి, వనరుల పంపిణీకి జనగణన కీలకమని కలెక్టర్ తెలిపారు. అద్దె ఇళ్లలో నివసిస్తున్నవారు కూడా తమ ప్రస్తుత నివాసం నుండే వివరాలు నమోదు చేసుకోవచ్చని సూచించారు. జనగణన సందర్భంగా అందరూ తమ కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను ఖచ్చితంగా అందించాలని కోరారు. ఈ వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, జనాభా లెక్కలకు మాత్రమే ఉపయోగించబడతాయని స్పష్టం చేశారు. ఆన్లైన్ నమోదు తదుపరి ఎన్యుమరేషన్ ఐడి వస్తుందని, అట్టి నంబర్ ఆధారంగా ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని తెలిపారు. రేపు ఒక్క రోజే అవకాశం ఉన్నందున జగిత్యాల జిల్లా ప్రజలందరూ స్వీయ గణనలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సూచించారు.

## ధాన్యం అన్ లోడింగ్‌ను రెట్టింపు వేగంతో పూర్తి చేయాలి

- రైస్ మిల్లుల్లో హమాలీల సంఖ్యను వెంటనే పెంచాలి
- వర్షాల నేపథ్యంలో ధాన్యం రక్షణకు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలి
- రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి: మే, 09(తెలంగాణ వాణి విలేకరి )**
పెద్దపల్లి జిల్లా లోని అన్నపూర్ణ రైస్ మిల్, రాధాకృష్ణ రైస్ మిల్, సుల్తానాబాద్ మండలంలోని కదంబాపూర్ గ్రామశీ సాయి తేజ రైస్ మిల్, పూసాల గ్రామంలోని కళ్యాణి రైస్ మిల్, కాట్నపల్లి గ్రామంలోని గౌరీనాథ్ రైస్ మిల్, మమతా రైస్ మిల్, సదాలక్ష్మి రైస్ మిల్, లక్ష్మీ గణపతి రైస్ మిల్, పూసాల గ్రామంలోని పరమేశ్వర రైస్ మిల్లులను సందర్శించి ధాన్యం అన్‌లోడింగ్, నిల్వలు, ట్యాబ్ ఎంట్రీలు, ట్రక్ షీట్ల జనరేషన్ తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మాట్లాడుతూ రైస్ మిల్లుల వద్ద హమాలీల సంఖ్యను వెంటనే పెంచి అన్‌లోడింగ్ ప్రక్రియను రెట్టింపు వేగంతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల నుండి నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే రైస్ మిల్లులకు తరలిస్తున్న నేపథ్యంలో మిల్లుల వద్ద ఎటువంటి ధాన్యం కోతలు విధించరాదని స్పష్టం చేశారు. ట్రక్ షీట్లు వెంటనే జనరేట్ చేయాలని, ట్యాబ్ ఎంట్రీలు 100 శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు సంబంధించిన చెల్లింపులు త్వరితగతిన వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రాబోయే ఏడు రోజులలో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ధాన్యం తడవకుండా అన్ని రైస్ మిల్లులు, కొనుగోలు కేంద్రాల్లో ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు సమృద్ధిగా నిల్వ ఉంచాలని, అవసరమైన రవాణా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.ఈ తనిఖీలలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- తూకం వేసిన ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి
- అకాల వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల:మే 9(తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలోని ధర్మపురి మండలం పెద్ద నక్కల పేట, దోనూరు, తిమ్మాపూర్, వెల్గటూర్ మండలం శాఖాపూర్ గ్రామంలోని వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం, నిల్వ, రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం



ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు.అదేవిధంగా రాష్ట్రంలో జిల్లాలో అకాల వర్షాలు ఉన్నందున వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు గన్ని సంచులు, టార్ఫలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని పాడీని ప్రొటెక్ట్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున ఉరుములు మెరుపులతో కూడుకున్న వర్షాలు కురిస్తే రైతులు చెట్ల కింద, కరెంటు పోల్స్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలని అన్నారు.ఈ పరిశీలనలో మండల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని బహిరంగ సభను విజయవంతం చేయండి



**పటాన్ చెరు, మే 9, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
ఈనెల 10వ తేదీ సాయంత్రం 3 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న బిజెపి బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని బిజెపి సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు బలరాం విజ్ఞప్తి చేశారు. ఈ బహిరంగ సభకు ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. బహిరంగ సభ వేదికగా రూ.7,823 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేస్తారని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా తెలంగాణలో పెట్టుబడులు పెరగనున్నాయని, లక్షలాది ఉద్యోగ అవకాశాలు సృష్టించబడుతాయన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మే 11వ తేదీ నుండి జనాభా గణన ప్రక్రియ ప్రారంభం



**రాజపేట మే :09(తెలంగాణ వాణి విలేకరి)**
రాజపేట మండలంలో మే 11 వ తేదీ నుండి జనాభా గణన ప్రక్రియ ప్రారంభం అవుతున్నందున రాజాపేట మండల ఛార్జ్ ఆఫీసర్ మరియు తహసీల్దార్ వల్లపు ప్రదీప్ మండల ప్రజలకు పలు సూచనలు చేశారు.జనాభా గణన చేయడానికి వచ్చే ఉపాధ్యాయులకు ప్రజలు సహకరించి అడిగిన సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇవ్వడం వలన ఎటువంటి సంక్షేమ పథకాలు రద్దు కావు అని ఇలాంటి మాటలు నమ్మకూడదని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి లు గ్రామ పంచాయతీ సిబ్బంది అందుబాటులో ఉండి జనాభా గణన చేసే ఉపాధ్యాయులకు సహకరించాలి అని తెలిపారు. ఇట్టి జనాభా లెక్కల వలన మన దేశ అభివృద్ధి కి మౌలిక సదుపాయాలు మెరుగు పరచడం కోసం ఉపయోగపడుతుంది అని తహసీల్దార్ తెలిపారు.

## వ్యవసాయ శాఖ సిఫారసు చేసిన సన్నరకాలనే రైతులు సాగు చేయాలి

- నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ఏవో బండి ప్రమోద్ కుమార్



**పెద్దపల్లి:మే,9(తెలంగాణ వాణి ప్రతినిధి )**
రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 4 నుంచి 9వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "రైతు వారం" కార్యక్రమంలో భాగంగా కుక్కల గూడూరు రైతు వేదికలో వ్యవసాయ వారోత్సవ సభను నిర్వహించారు.వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సిఫారసు చేసిన సన్నరకాలనే రైతులు సాగు చేయాలని, వాటికే క్వింటాలుకు ?500 బోనస్‌తో పాటు మద్దతు ధర సకాలంలో లభిస్తుందని స్పష్టం చేశారు. నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ ధృవీకృత విత్తనాలనే కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కుక్కల గూడూరు సర్పంచ్ దేవమ్మ బాపు, ఏవో బండి. ప్రమోద్ కుమార్, ఏఈవో (ఇంచార్జ్ కుక్కల గూడూరు) బి. శశిధర్, ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ ఆఫీసర్ టి. ప్రశాంత్ తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## వరి మొక్కజొన్న కొనుగోలు సెంటర్లలో రైతులు పడిగాపులు.!

**-బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఖమ్మం వేంకటేశం -**



**కోహెడ :మే 09(తెలంగాణ వాణి విలేకరి)**
సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని వరి మొక్కజొన్న కొనుగోలు సెంటర్లలో రైతులు పడిగాపులు కాసే విధంగా కొనుగోలు కేంద్రాలు నత్తనడక పై కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి జవాబు చెప్పాలని శనివారం రోజున బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఖమ్మం వేంకటేశం బిజెపి మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ కలిసి డిమాండ్ చేశారు.కొనుగోలు సెంటర్లలో మరియు రైస్ మిల్లర్లలో ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటను కటింగ్ ల పేరట నిలువునా దోచుకోవడం ఏమిటి?విచ్చలవిడిగా దోపకం జరుగుతున్న స్థానిక మంత్రి పొన్నం అన్న పట్టించుకోకుండా చోద్యం చూడడం ఏమిటి?కొనుగోలు సెంటర్లలో మిల్లర్ల వద్ద -గా గ్రేడ్ వడ్లను కూడా కటింగ్ ల పేరట దోపకం చేస్తున్న ప్రభుత్వం కానీ అధికారులు కానీ పట్టించుకోని సమస్య పరిష్కరించకపోతే కొనుగోలు సెంటర్లలో రైతుల పక్షాన పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు బిజెపి స్వీకారం చుట్టే అవకాశం మాకు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించకుండా సమస్యలు పరిష్కరించాలని అలాగే మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలని బిజెపి నాయకులు పత్రిక సమావేశం ద్వారా కోరారు.ఈ కార్యక్రమంలో పిల్లి నర్సయ్య గౌడ్,గుగ్గిళ్ల శ్రీనివాస్,బండ జగన్ యాదవ్,కంది సత్యనారాయణ రెడ్డి ఉన్నారు.

## ముందస్తు నిర్ధారణ పరీక్షలతోనే క్షయ నివారణ సాధ్యం...

**జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్**



**రాయికల్:మే 09(తెలంగాణ వాణి):**
ముందస్తు నిర్ధారణ పరీక్షలతో క్షయ వ్యాధి నివారణ సాధ్యమవుతుంది అని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు.రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామంలో ఇటుక బట్టి,కోళ్ళ ఫాంలో పనిచేసే కార్మికులకు శనివారం క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలి లేకపోవడం,దగ్గు, బరువు తగ్గడం,రాత్రి జ్వరం తదితర లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలనీ అన్నారు.క్షయ వ్యాధి గ్రస్తులకు ఉచితంగా పరీక్షలు, మందులు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఇల్లెందుల శ్రీనివాస్,హెల్త్ అసిస్టెంట్ కడకుంట్ల భూమయ్య,ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్,ఆశా కార్యకర్తలు తదితరులున్నారు.

# ఎస్ఐఆర్ ఓటర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**వైఎస్ఆర్సిపి జిల్లా నాయకులు డప్పు రాజు**



**పటాన్ చెరు , మే 9, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
ఓటర్ నమోదు లో భాగంగా నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను 2002 ఓటర్ లిస్టు ప్రకారం ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సంగారెడ్డి జిల్లా వై ఎస్ ఆర్ పీ నాయకులు డప్పు రాజు డిమాండ్ చేశారు. ఓటర్ జాబితా లోని అక్రమ ఓటర్ల లిస్టు పై తక్షణమే ప్రక్షాళన చేయాలని అన్నారు. శని వారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాలని అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గం లోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ గ్రామంలో బి ఎల్ వో లు ఇంటింటి విచారణ చేసి పక్కాగా ఎస్ఐఆర్ ప్రక్రియను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఓటరు జాబితా రూపకల్పనలో కీలక పాత్ర పోషించే బిఎల్ఓ ల పై ప్రత్యేక దృష్టి సారించాలని, బిఎల్వో లు కేవలం కార్యాలను కూర్చొని జాబితా తయారు చేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర క్షేత్ర స్థాయి సర్వే నిర్వహించేలా అధికారులు ఆదేశాలు జారీ చేయాలని అయన విజ్ఞప్తి చేశారు. పటాన్ చెరు నియోజక వర్గంలో వలస కార్మికులు ఎక్కువగా ఉంటారని చెప్పారు. పటాన్ చెరు ప్రాంతం మినీ ఇండియా గా పేరు గాంచిందన్నారు. అనేక రాష్ట్రాల నుంచి వచ్చిన వాళ్లు బీహార్, ఒరిస్సా, ఝార్ఖండ్, అనేక రాష్ట్రాల వారు ఇక్కడ నివసిస్తున్నారన్నారు . చిట్కుల్ గ్రామంలో కూడా వివిధ గ్రామాల నుంచి వలస కార్మికులు వచ్చి ఇళ్లలో కిరాయి కి ఉంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. అలాంటి వాళ్లు వారి సొంత గ్రామాల తో పాటు చిట్కుల్ గ్రామాల్లో కూడా వారు ఓటరు గా నమోదు చేసుకున్నారని చెప్పారు. అలాంటి ఓట్లను తీసివేయాలని, 2002 హోటల్ జాబితా ప్రకారం వారి తల్లి కానీ తండ్రి కానీ ఎవరైనా ఇక్కడ ఓటర్ లిస్టులో నమోదు ఉంటే వారిని ఐడెంటిఫై చేసి ఇక్కడ స్థానికంగా ఉన్నవారిని గ్రామస్తులకు ఓట్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బి ఎల్ వో లో పకడ్బందీగా హోటల్ జాబితా నిర్వహించాలని కోరారు. గ్రామంలో కాకుండా ఊరిని వదిలి ఇస్నాపూర్ లో ముత్తంగి లో వివిధ కాలనీలో వేరే ఊర్లో ఉన్న వారు పేర్లు కూడా చిట్కుల్ గ్రామం లిస్టులో ఉన్నాయన్నారు. అలాంటి వారి పేర్లను తొలగించాలి స్థానికంగా 30 సంవత్సరాలుగా గ్రామంలో నివసిస్తున్నటు వంటి వారు పేరు జాబితాను మాత్రమే చాలా పకడ్బందీగా తయారు చేయాలని చెప్పారు. వారు ఉన్నారా లేరా.. అనే విషయం తేల్చి న తర్వాతే ఓటు నమోదు చేయాలని అన్నార. చిట్కుల్ గ్రామంలో ఒకే ఇంటి నెంబర్ పైన 50 ఓట్లు ఉన్నాయన్నారు. అలాంటి వారిపై దృష్టి పెట్టి దొంగ ఓట్లను నివారించే లాగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున డప్పు రాజు అధికారులను కోరారు.

# కరీంనగర్ నగర బంద్ విజయవంతం చేసిన ప్రజలకు, బీఆర్ఎస్ నాయకులకు ధన్యవాదాలు

**బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జి వి రామకృష్ణ రావు,నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్**



**కరీంనగర్ టౌన్:మే 09 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన కరీంనగర్ బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ బంద్‌లో రైతులు,కార్మికు లు,వివిధ వ్యాపార మరియు ట్రేడ్ అసోసియేషన్లు,వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా పాల్గొని తమ లావాదేవీలు, వ్యాపార కార్యకలాపాలను ఈరోజు పూర్తిగా మూసివే శారు.నిన్న బంద్‌ను విఫలం చేస్తామని ధైర్యంగా ప్రకటన లు చేసిన కాంగ్రెస్,బీజేపీ నాయకులు ఈరోజు ప్రజల్లో కనిపించలేదు.బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన బంద్‌కు లభించిన అపార ప్రజా మద్దతును చూసి వారు షాక్‌కు గురై మౌనం పాటించారు.ప్రజల ముందుకు వచ్చి ముఖం చూపించే పరిస్థితి కూడా వారికి లేకుండా పోయింది. బంద్‌ను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ప్రజల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని గ్రహించి వారు బయటకు రావడానికి కూడా వెనుకంజ వేశారు. కరీంనగర్ ప్రజలపై ఒత్తిడి తీసుకువచ్చి బంద్‌ను విఫలం చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఒక్కటిగా వ్యవహరించినప్పటికీ, కరీంనగర్ ప్రజలు మాత్రం బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు.కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం లో ఉండి ఇద్దరూ కలిసి బీఆర్ఎస్ పార్టీని రాజకీయం గా దెబ్బతీయాలని కుట్ర పన్నారు.బంద్ సక్సెస్ కాకుండా చేయాలని ప్రయ త్నించినా,ప్రజలు వారి కుట్రలను తిప్పికొట్టి స్వచ్ఛం దంగా బంద్‌లో పాల్గొన్నారు. కరీంనగర్ నగర ప్రశాంతత, శాంతిభద్రతల పరిరక్షణ కోసమే ఈ బంద్ నిర్వహిస్తు న్నామని ప్రజలు అర్థం చేసు కుని సంపూర్ణ సహకారం అందించారు.ఒకవేళ ఈ బంద్‌కు మద్దతు ఇవ్వకపోతే రాబోయే రోజుల్లో బీజేపీ, కాంగ్రెస్ గుండాలు కలిసి కరీంనగర్ నగరంలో మరింత అశాంతి సృష్టించి శాంతిభద్ర తల సమస్యను తీవ్రతరం చేస్తారనే విషయా న్ని ప్రజలు గ్రహించారు.బీజేపీ,కాంగ్రెస్ నాయకులు ఈ బంద్‌ను ఫెయిల్ చేస్తాం"అంటూ ముందుగానే ప్రకటనలు చేసినప్పటికీ,కరీంనగర్ ప్రజలు ప్రజాస్వా మ్య పద్ధతిలో తమ మద్దతు ను తెలియజేసి బంద్‌ను విజయవంతం చేశారు. ఈ బంద్‌కు సంబంధించి ఉదయం నాలుగు గంటల నుంచే అనేక మంది బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం.
ఎమ్మెల్యే గంగుల కమలా కర్,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు మాజీ ఎమ్మె ల్యేలు సుంకె రవిశంకర్, రసమయి బాలకృష్ణ,జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణా రావు లతో పాటు అనేక మంది పార్టీ నాయకులు, కార్యకర్తలను అనవసరంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధం అని అన్నారు.ఎన్ని అరెస్టులు చేసినా,ఎంతమం దిని అడ్డుకున్నా ప్రజలు మాత్రం బీఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపా రు.అధికార పార్టీ గుండాల బెదిరింపులకు భయపడకుం డా బంద్‌ను విజయవంతం చేయడంలో పాల్గొన్న ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకు,నాయ కులకు,కరీంనగర్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జే స్తున్నామని అన్నారు.

# దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్న బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు

- కరీంనగర్ బంద్ పిలుపు దేనికి సంకేతం
- కౌశిక్ రెడ్డికి హుజురాబాద్ లో మొఖం లేక కరీంనగర్ వెళ్ళాడు
- తన రాజకీయం కోసం ఎవరినైనా బలి చేస్తాడు
- కెటిఆర్ ఫ్రస్టేషన్ లో ఉన్నాడు
- అధికార దాహం కోసం సీఎం పై విమర్శలు
- బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో

**మండిపడిన హుజురాబాద్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**




**హుజురాబాద్:మే 09 (తెలంగాణ వాణి ప్రతినిది)**
బీజేపీ,బిఆర్ఎస్ పార్టీలు లోలోపల ఒప్పందం కుదుర్చు కొని పైకి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నట్లు నటించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడతల ప్రణవ్ విమర్శించా రు.శనివారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కరీంనగర్ బంద్ కు బిఆర్ఎస్ నాయకులు పిలునివ్వడం దేనికి సంకేత మని,ప్రజల కష్టాలు తీర్చడా నికి ఈ బంద్ ఆ లేక వ్యక్తిగత బలప్రదర్శన చూపెట్టడా నికి,చిల్లర రాజకీయం చేయడానికి ఈ బంద్ చేస్తున్నారో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తెలపాలని డిమాండ్ చేశారు.రాజకీ యాల్లో సహేతుక విమర్శలు ఉండాలి కానీ వ్యక్తిగత విష యాలు,విమర్శలు చేయడం మంచిది కాదని,మొదటి నుండి చెప్తున్నట్లు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రెండూ దొందు దొందే అని పైకి కొట్లాడినట్టు నటించినా లోపలికి ఒక్కటే అని అన్నారు.పీఎంజె షాపు లో బాధితులకు న్యాయం చేస్తామని,అలాగే నిందితుల ను అతి త్వరలో పట్టుకుంటా మని పోలీసులు విచారణగా చేపట్టి,తమ విధి నిర్వహణ వారు చేస్తున్నారని,స్వ యంగా ముఖ్యమంత్రే, హోంశాఖ మంత్రిగా ఉండడం ఈ కేసులో నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు.పోలీసుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం మంచిది కాదని,దొంగతనాన్ని కూడా రాజకీయం కోసం వాడుకోవ డం ఎంత వరకు సబబు అని మండిపడ్డారు.సోషల్ మీడియాలో రీల్స్ మీద ఉన్న ధ్యాస ప్రజల సమస్యల మీద కౌశిక్ రెడ్డికి లేదని,వావిలాల సమీపంలో అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులను పరామర్శించే సమయంలో లేదా అని మండిపడ్డారు.

**కరీంనగర్ జిల్లా ప్రశాంతంగా ఉంది.. ఎలాంటి ఆందోళన లేదు.**
బాధ్యతాయుత పదవిలో ఉన్న కేంద్ర హోం మంత్రి సహాయ మంత్రి బండి సంజయ్,హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి తప్ప,కరీంనగర్ జిల్లాలో ఏదో జరుగుతుంది అన్నట్టు సోషల్ మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేయడం సబబుకాదని, అలాంటిది ఏం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నరేళ్లలో నేర నియంత్రణకు అనేక చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు.కౌశిక్ రెడ్డికి పోలీసు వాహనాలను ముందు వెనకాల ఉంచుకోవా లనే సోకు ఉందని అందుకే ఇలా హైలెట్ కావాలని లేనివి ఉన్నట్టుగా కల్పిస్తున్నాడని అన్నారు.హుజూరాబాద్ లో మొఖం లేక కరీంనగర్ వెళ్ళి అక్కడ చిల్లర రాజకీయ వేషాలు వేస్తున్నాడని అన్నారు.తెలంగాణ రాష్ట్రం లో హుజురాబాద్ ఎమ్మెల్యే అంటే ఛీ ఛీ అనే స్థాయికి తీసుకొచ్చాడనీ,ఎమ్మెల్యేగా అయి ప్రజలను పీడించడం తప్ప ప్రజలకు చేసింది ఏం లేదని మండిపడ్డారు.

**కేటీఆర్ కు అధికార దాహం పెరిగింది**
వరంగల్ లో జరిగిన బీఆర్ ఎస్ రైతుల సమావేశంలో కాంగ్రెస్ పై విమర్శలు చూస్తుంటే కేటీఆర్ లో అధికార దాహం స్పష్టంగా కనిపిస్తుందని,ఎంత ఫ్రస్టేషన్ ఉందో అర్థం అవుతుందని, బహుశా కౌశిక్ రెడ్డి గాలి కేటీఆర్ కు కూడా సోకినట్టుం దని అందుకే ఇలా పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నాడని అన్నారు.కేటీఆర్ మాట్లాడిన మాటలను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పక్షాన బేషరతు గా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా రైతు ప్రభుత్వమని అధికారం లోకి వచ్చిన కొన్ని నెలల్లోపే రుణమాఫీ చేశామని పదేళ్లలో వారు చేయలేని రుణమాఫీ ఒకే సంవత్సరంలో 22,000/- వేల కోట్ల చేశామని,బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వరి వేస్తే ఉరి అని ఆనాడు అంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సన్నవడ్లు పండిస్తే క్వింటాకి 500 రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకున్నామని,సన్నబియ్యం ఇస్తున్నామని,రైతు భరోసా ద్వారా రైతులను ఆదుకున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని ,డైరెక్టర్లు,ఉప అధ్యక్షులు,జిల్లా అధికార ప్రతినిదులు, మండల,పట్టణఅధ్యక్షులు,మహిళ అధ్యకు రాల్లు,కాంగ్రెస్ ప్రజా ప్రతినిధు లు,అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాలకు హాజరైన వొడితల ప్రణవ్

**జమ్మికుంట టౌన్/రూరల్:మే 09 (తెలంగాణ వాణి)**
జమ్మికుంట పట్టణ,మండల పరిధిలో పలు ఇందిరమ్మ నూతన గృహ ప్రవేశాలకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడతల ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మంగళ హారతీతో ఘన స్వాగతం పలికారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నియో జకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేశామని,అంద రూ సంతోషంగా ఇళ్లు కట్టుకొని గృహ ప్రవేశాలకు వెళ్తున్నారని ఇళ్ళకు వెళ్ళే సమయంలో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం వెలకట్టలే దని,అలాగే రెండవ విడతలో మరికొన్ని ఇళ్లను ఈ నెలాఖ రులోగా మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట

**తెల్లా పూర్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు, మే 9, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
సమాజ నిర్మాణంలో విశ్వబ్రాహ్మణుల సేవలు అత్యంత ప్రశంస నీయమని, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం తెల్లాపూర్ డివిజన్ పరిధిలో గల శ్రీ శ్రీ శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సోమిరెడ్డి, మల్లారెడ్డి, దేవేందర్ యాదవ్, లచ్చి రామ్ నాయక్, బాబ్జి, శ్రీశైలం, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు నిర్ధారణ పరీక్షలతోనే క్షయ నివారణ సాధ్యం...

**జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్**



**రాయికల్:మే 09(తెలంగాణ వాణి):**
ముందస్తు నిర్ధారణ పరీక్షలతో క్షయ వ్యాధి నివారణ సాధ్యమవుతుంది అని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు.రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామంలో ఇటుక బట్టి,కోళ్ళ ఫాంలో పనిచేసే కార్మికులకు శనివారం క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలి లేకపోవడం,దగ్గు, బరువు తగ్గడం,రాత్రి జ్వరం తదితర లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలనీ అన్నారు.క్షయ వ్యాధి గ్రస్తులకు ఉచితంగా పరీక్షలు, మందులు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఇల్లెందుల శ్రీనివాస్,హెల్త్ అసిస్టెంట్ కడకుంట్ల భూమయ్య,ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్,ఆశా కార్యకర్తలు తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

**గృహప్రవేశ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల:మే 09(తెలంగాణ వాణి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల ద్వారా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని శనివారం గృహ ప్రవేశం చేపట్టిన ఇంది రమ్మ ఇంటి కుటుంబ సభ్యు లను కాంగ్రెస్ రాష్ట్ర నాయకు లు జువ్వాడి కృష్ణారావు అభినందించారు.కోరుట్ల నియోజకవర్గంలోని మల్లా పూర్ మండలం సిరిపురం, ఇబ్రహీంపట్నం మండలం రాజేశ్వర్ రావు పేట లో జరిగిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల దంపతులను నూతన వస్త్రాల తో సత్కరించారు.ఈ కార్యక్ర మంలో మల్లాపూర్ వ్యవసా య మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వనతడుపుల పుష్ప లత నర్సయ్య,వేంపేట్ సర్పంచ్ గోరుముంతల ప్రవీణ్,మాజీ ఎంపీపీ నల్ల రాజన్న,మాజీ సర్పంచ్ లు జంగా గంగస్వామి,నల్ల బాపురెడ్డి,రామానుజం, గడ్డం లక్పతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులు రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలి

**మహబూబాబాద్ మే 9 (తెలంగాణ వాణి)**
రేపోని గ్రామంలో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కు ముఖ్య అతిథి డా.నల మాస కృష్ణ ,సంధ్య (హైకోర్టు న్యాయ వాది) ,మానుకోట ప్రసాద్ (సింగర్) పాల్గొన్నారు. ముందుగా అమరుల స్థూపనికి అంబెద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి ర్యాలీ గా బయలుదేరి రావటం జరిగింది. అనంతరం. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని డా.నల మాస కృష్ణ పూలమాలలు వేసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారం కోసం కొట్లాడి ప్రాణాలు అర్పించిన పాపన్న విగ్రహం గ్రామంలో పెట్టడం అభినందనీయం అన్నారు. పాపన్న గౌడ్ కేవలం గౌడ్ జాతి కోసం కాకుండా సమస్త జనుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అన్నారు.బహుజనులు రాష్ట్రంలో మన ఎంత జనాభా ఉన్నామో అధికారంలో కూడా అంత వాటా రావాలి అన్నారు. అందుకోసం బహుజనులు యువత అందరూ రాజకీయాల్లో పాల్గొని అధికారం సాధించాలన్నారు. యువత విద్య , ఉద్యోగ, రాజకీయ, రంగాలలో ముందు వరుసలో ఉండాలి. మన హక్కులు మనకు రవాలిసిన వాటా సాధన కోసం కోట్లాడి సాదించుకోవాలి. మానుకోట ప్రసాద్ మాట్లాడుతూ మన బహుజనుల కోసం కొట్లాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాల ను ప్రతి ఊరు ఉర నిర్మించాలన్నారు. ఆయన ఆశయ సాధన కోసం మనం అంత కలిసి రాజ్యాధికారం కోసం పోరాడాలన్నారు. తన పాటలతో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డా నల మాస క్రిష్ణ సంధ్య, (హైకోర్టు న్యాయ వాది) దంపతులు మానుకోట ప్రసాద్ ,మెంచు రమేష్ అడ్వకేట్ ,గునిగంటి మోహన్ ,గునిగంటి కమలాకర్ ,శ్రీకాంత్ గౌడ్ , గుండ్ల యకన్న, గుండగని లింగయ్య,జయరాజు సర్పంచు, మెంచు మల్లయ్య ఉపసర్పంచ్, వెంకట్ రెడ్డి ,మాజీ సర్పంచ్ , వెంకన్న మాజీ ఎంపిటిసి,నర్సయ్య ,రామన్న ,లింగయ్య ,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెరేడ్ గ్రౌండ్ సభకు తెల్లాపూర్ నుంచి భారీగా తరలి రావాలి

**బీజేపీ నాయకుల పిలుపు**

**రామచంద్రపురం తెల్లాపూర్ మే 9 (తెలంగాణ వాణి)**
సికింద్రాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న బీజేపీ గ్రాండ్ సభకు తెల్లాపూర్ ప్రాంతం నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలి రావాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. దేశ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పాల్గొనే ఈ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక నాయకులు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబర్ తెల్లాపూర్ ప్రవీణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రధాని ప్రసంగం వినేందుకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.మే 10వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు పెరేడ్ గ్రౌండ్‌లో జరిగే ఈ సభకు తెల్లాపూర్ నుంచి ప్రత్యేక వాహనాల ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.
నాసిక్ టీసీఎస్ కేసులో ఒవైసీని అరెస్ట్ చేయాలి: ఎమ్మెల్యే రాజాసింగ్

## నాసిక్ టీసీఎస్ కేసులో అసదుద్దీన్ ఒవైసీని అరెస్ట్ చేయాలని ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్.

: మహారాష్ట్రలోని నాసిక్ టీసీఎస్ కేసులో నిదాఖాన్ అరెస్ట్ వ్యవహారంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కుట్ర వెనుక ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ (ఫీ ూాయిుఏబఎఎఱఅ ాఝిఱంఱ), మాజీ ఎంపీ ఇంతియాజ్ జలీల్ హస్తం ఉందని ఆయన ఆరోపించారు. వీరిద్దరినీ వెంటనే అరెస్ట్ చేసి విచారించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. దేశ భద్రతకు సంబంధించిన ఇలాంటి అంశాల్లో కఠినంగా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## బీఎస్పీ ఆదిలాబాద్ జోన్ -1 సమీక్ష సమావేశాన్ని విజయ వంతం చేయండి

**జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్**

**జమ్మికుంట:మే 09 (తెలంగాణ వాణి)**
బహుజన సమాజ్ పార్టీ హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులచే సమీక్షా సమావే శం జమ్మికుంట ప్రభు ఆర్ట్స్ గ్యాలరీ నందు శనివారం హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భం గా జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్,పార్లమెంట్ ఇంచార్జ్ దొడ్డసమ్మయాలు ముఖ్య అతిథులుగా హాజరై రానున్న ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల లో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) గ్రామ గ్రామాన గడపగడపకు తీసుకువెళ్లే విధంగాఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ మరియు అగ్రకుల పేదలందర్నీ ఏకం చేస్తూ గెలిపి లక్ష్యంగా అసెంబ్లీ కమిటీలతో పాటు సెక్టార్ కమిటీలు,బూత్ కమిటీల నిర్మాణాలు బలోపేతం చేయాలని సూచించారు. ఈనెల



14న కరీంనగర్ లో జరిగే ఆదిలాబాద్ జోన్ - 1 పరిధిలో జరిగే సమీక్ష సమావే శాన్ని విజయ వంతం చేయా లని జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ కోరారు. ఈ సమావేశానికి బీఎస్పీ రాష్ట్ర రథసార

ఇబ్రహీం శేఖర్,నేషనల్ చీఫ్ సెక్టార్ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్సీ అతార్ సింగ్ రావ్,మరో కోఆర్డినేటర్ సురేష్ ఆర్య, , రాష్ట్ర కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ముదిరాజ్,అదిలాబాద్ జోన్ -1 చీఫ్ కోఆర్డినేటర్ నిషాని రామచంద్రంలు పాల్గొనను న్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు,జూపాక గ్రామ ఉపసర్పంచ్ గిన్నారపు మహేందర్,హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జులు డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు),వేల్పుల మల్లేశం,ఎమ్మెల్యే,ఎంపీ కంటెస్టెడ్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య,సీనియర్ నాయకులు ఈదునూరి రమేష్,హుజురాబాద్ అసెంబ్లీ కమిటీ నాయకులు,గరిగే చంద్రయ్య,మారముల్లా సదయ్య, రాచపల్లి రమేష్,సీనియర్ నాయకులు మామిండ్ల మల్లయ్య, బీఎస్పీ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షు లు ఉల్లెందుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంట నష్టం బాధితులకు అండగా ఉంటాం

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల:మే 09 (తెలంగాణ వాణి)**
మొక్కజొన్న పంట విద్యుత్ ప్రమాదం వల్ల కాలి నష్టపోయిన బాధితులకు న్యాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధిత అధికారులు ప్రతిపాదనను సిద్ధం చేసి పంపించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు అన్నారు.కోరుట్ల నియోజకవర్గశీ మల్లాపూర్ మండలంలోని వివిరావుపేట గ్రామంలో ఇటీవల గుమ్ముల రాజారెడ్డి అనే రైతు రెండు ఎకరాల మొక్కజొన్న పంట విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలిపోగా శనివారం కాలిపోయిన పంట జువ్వాడి కృష్ణారావు పరిశీలించారు.ఈ సందర్భంగా కృష్ణారావు విలేక రులతో మాట్లాడుతూ ప్రమా దాలు జరిగినప్పుడు బాధితు లను ఆదుకోవాలని ప్రభు త్వం ఒక ప్రత్యేక పాలసీ తీసుకురావాల్సిన అవసరం ఉందని సంబంధిత మంత్రితో మాట్లాడి బాధితులను ఆదుకుంటామని కృష్ణారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వనతడుపుల పుష్పలత నర్సయ్య,వేంపేట్ సర్పంచ్ గోరుముంతల ప్రవీణ్,స్థానిక మాజీ సర్పంచ్ మిట్టపల్లి జలపతి రెడ్డి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి,గడ్డం లక్పతి రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు శేఖర్,నందు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి భవిష్యత్తు కోసం 9 కొత్త గనులు

- **రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవతో ముమ్మర ప్రయత్నాలు**
- **ఈ ఏడాది 3, వచ్చే ఏడాది మరో 2 కొత్త గనుల ప్రారంభానికి చర్యలు**
- **రాష్ట్ర ఇంధన అవసరాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కొనసాగింపునకు నిర్ణయం**

**కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)**
సింగరేణి సంస్థకు ఉజ్వల భవిష్యత్తు అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో దూరదృష్టితో కొత్త గనుల ఏర్పాటుకు ముమ్మర సన్నాహాలు చేస్తోంది. బొగ్గు నిల్వలు అయిపోగా మూతపడుతున్న గనుల ఉత్పత్తిని భర్తీ చేయడానికి, అక్కడ పనిచేసే కార్మికులకు ఉపాధిని కొనసాగించడానికి, పెరుగుతున్న రాష్ట్ర ఇంధన అవసరాలు తీర్చడానికి కొత్త గనులను ప్రారంభించాలని, దీనికి సంబంధించిన సన్నాహాలు, అనుమతుల ప్రక్రియలు వేగవంతం చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించింది.
దీనిపై సింగరేణి యాజమాన్యం తక్షణమే స్పందించి సింగరేణి ప్రాంతంలో 9 ప్రాజెక్టులు చేపట్టడానికి ప్రణాళిక రూపొందించి, కేంద్ర బొగ్గు, అటవీ, పర్యావరణ శాఖల అనుమతికి ప్రతిపాదనలు సమర్పించింది. ఈ ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లులు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు ఇప్పటికే రెండుసార్లు దేశ రాజధానికి వెళ్లి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి కొత్తగనులకు అనుమతులను వెంటనే మంజూరు చేయాలని, రాష్ట్ర ఇంధన అవసరాల రీత్యా కొత్త గనుల ఆవశ్యకత ఉందని వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు ఇంధన శాఖామాత్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు చొరవతో ఇప్పటికే 3 గనులకు అనుమతులు రాగా. వీటిలో ఒడిశా లోని నైనీ బ్లాకును ఒడిశా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించారు. దాదాపు దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న ఈ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వ చొరవతో ముఖ్యంగా శ్రీ భట్టి విక్రమార్క మల్లు శ్రీ భట్టి విక్రమార్క మల్లు చొరవతో గత ఏడాది కార్యరూపం దాల్చింది. అలాగే కొత్తగూడెంలో వీకే కోల్ మైన్ కూడా దాదాపు అన్ని అనుమతులను పూర్తి చేసుకుని బొగ్గు ఉత్పత్తికి సిద్ధమైంది.

**కొత్త ప్రాజెక్టులతో 20 ఏళ్ల పాటు బొగ్గు ఉత్పత్తి**

027-28 నాటికి సింగరేణిలో నాలుగు గనులు మూతపడు తుండగా. ఏడాదికి 12.51 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోనుంది. అయితే కొత్తగా ప్రారంభించనున్న ఐదు ప్రాజెక్టుల




వల్ల ఈ లోటును భర్తీ చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశంతో సింగరేణి సంస్థ రూపొందించిన 9 కొత్త ప్రాజెక్టుల ద్వారా సింగరేణి సంస్థ మరో 20 సంవత్సరాలకు పైగా ఉత్పత్తి తగ్గకుండా రాష్ట్ర ఇంధన అవసరాలు తీర్చే అవకాశం ఏర్పడుతుంది. సింగరేణి ప్రాంతంలో ఇప్పటికే బొగ్గు తవ్వకాలు పూర్తి చేసుకొని మూతబడిన భూగర్భ గనుల లోతుల్లో ఇంకా మిగిలి ఉన్న బొగ్గు ఖనిజాన్ని వెలికి తీయడానికి ఈ ప్రాజెక్టులను చేపట్టారు. అలాగే ప్రస్తుతం నడుస్తున్న ఓపెన్ కాస్ట్ గనులకు కొనసాగింపుగా కూడా కొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి.
రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో సింగరేణి సంస్థ రూపకల్పన చేసిన కొత్త ప్రాజెక్టుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి
కొత్తగూడెం ఏరియాలో బొగ్గు తవ్వకాలు పూర్తిచేసిన భూగర్భ గనుల నుండి 190 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు గల వీకే కోల్ మైన్ ప్రధానమైనదిగా పేర్కొనవచ్చు. ఈ గనికి సంబంధించి ఇప్పటికే దాదాపు అన్ని అనుమతులు రాగా ఓవర్ బర్డెన్ తొలగింపు ప్రక్రియ ప్రారంభమైంది, త్వరలో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించనున్నారు.
మిగిలిన గనులు, వాటి నుండి తీయదగిన బొగ్గు నిల్వల వివరాలు ఈ విధంగా ఉన్నాయి
జేకే ఓపెన్ కాస్ట్ గని (ఇల్లందు ఏరియా) -19.68 మిలియన్ టన్నులు.
రామగుండం ఓసీ-1 విస్తరణ ప్రాజెక్టు (రామగుండం-3 ఏరియా) - 181.60 మిలియన్ టన్నులు.
గోలేటి ఓపెన్ కాస్ట్ (బెల్లంపల్లి ఏరియా) -38.98 మిలియన్ టన్నులు.
ఎం.వి.కె ఓపెన్ కాస్ట్-30.34 మిలియన్ టన్నులు.
మణుగూరు ఓపెన్ కాస్ట్ ఎక్స్ టెన్షన్ (మణుగూరు ఏరియా) -



40.45 మిలియన్ టన్నులు.
ఆర్.కె.పి ఓసీపీ ఫేజ్-2 (మందమర్రి ఏరియా)- 34.42 మిలియన్ టన్నులు.
పీకే కోల్ మైన్, కొండాపూర్ (మణుగూరు ఏరియా) -62 మిలియన్ టన్నులు.

నూతన గనులపై సీఎండీ ప్రత్యేక సమీక్ష

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణిలో కొత్త గనులను వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు వీలుగా ఆయా శాఖ అధికారులతో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి శనివారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా ఈ ఏడాది 3 గనుల నుంచి ఉత్పత్తి సాధించాలని, దీని కోసం ఇంకా మిగిలి ఉన్న అనుమతులను వెంటనే పొందేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు శ్రీ ఎల్.వి సూర్యనారాయణ, శ్రీ కె. వెంకటేశ్వర్లు, శ్రీ గౌతమ్ పోట్రు, శ్రీ తిరుమల రావు, ఈడీ (కోల్ మూవ్‌మెంట్) శ్రీ బి.వెంకన్న, అడ్వైజరు (ఫారెస్ట్రీ) శ్రీ మోహన్ పరిగెన్, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్, జీఎం సీపీపీ శ్రీ ఎ.మనోహర్, కొత్తగూడెం నుంచి జీఎం (పీపీ) జి. దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.




## రాజకీయ స్వార్ధ ప్రయోజనాలతో ఓసి గనుల ప్రైవేటీకరణకు కుట్ర

- **కోయగూడెం ఓసీ, జేవీఆర్ ఓసీ ప్రైవేటీకరణ కు ప్రయత్నాలు**
- **సింగరేణిని వేలంపాటలో పాల్గొనకుండా అడ్డుకున్నదే గెలిచిన సంఘాలే**
- **సింగరేణికి చెల్లించాల్సిన రూ.53 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలి**
- **ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ సంఘాల వైఫల్యమే కార్మికుల దుస్థితికి మూలం**
- **ఏబికేఎంఎస్ జాతీయ కార్యదర్శి మాధవ నాయక్**

**కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)**
ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణికీ చెందిన కోయగూడెం ఓసీ, జివిఆర్ఓసి గనులను, రైల్వే ప్రైవేటీకరణ చేసేందుకు రాజకీయ స్వార్థం,కుట్ర జరుగుతోందని బిఎంఎస్ అనుబంధ ఏ బి కే ఎం ఎస్ జాతీయ కార్యదర్శి పి. మాధవ నాయక్ వ్యాఖ్యానించారు. శనివారం కోయగూడెం ఓపెన్ కాస్ట్ బొగ్గు గని వద్ద సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో బి. దశరథం ఫిట్ సెక్రెటరీ అధ్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. అంతేగాక సింగరేణి యాజమాన్యం వేలంపాటల్లో పాల్గొని ఈ బొగ్గు గనులను సంస్థ ఆధీనంలో కొనసాగించే అవకాశం ఉన్నప్పటికీ, రాజకీయ నాయకుల ఒత్తిళ్లు, అనాలోచిత జోక్యాల కారణంగా యాజమాన్యాన్ని వేలంపాటలో పాల్గొనకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. ఫలితంగా ఈ గనులు రాజకీయ నాయకులకు అనుబంధంగా ఉన్న పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్లిపోయాయని ఆరోపించారు.ఈ పరిణామాలకు గెలిచిన సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీతో పాటు ఇతర కార్మిక సంఘాలే ప్రధాన బాధ్యత వహించాల్సి ఉంటుందని విమర్శించారు. ఆ సమయంలో యాజమాన్యం వేలంపాటలో పాల్గొనకుండా అడ్డుకోవడంలో ఈ సంఘాలు కీలక పాత్ర పోషించాయని ఆరోపించారు. ప్రస్తుతం ఆయా సంఘాలు చేసిన తప్పును,మాత్రం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు నకిలీ పోరాటాల పేరుతో కార్మికులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు.
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు, తరువాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ కూడా సింగరేణిపై తీవ్రమైన రాజకీయ జోక్యం చేస్తూ సంస్థను ప్రభుత్వ కనుసన్నలలో నడిచేందుకు వీలుగా బానిసగా మార్చాయని ఆరోపించారు. ఉత్పత్తి అవుతున్న బొగ్గులో సగానికి పైగా రాష్ట్ర ప్రభుత్వ సంస్థలే వినియోగిస్తున్నప్పటికీ, వాటి బిల్లులను సకాలంలో చెల్లించకపోవడం వల్ల సింగరేణి తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడిందన్నారు.ట్రాన్స్కో, జెన్కో తదితర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు సింగరేణికి చెల్లించాల్సిన సుమారు రూ.53 వేల కోట్లకు పైగా బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ బకాయిలు చెల్లించకపోవడం వల్ల సంస్థ కార్మికులకు జీతాలు చెల్లించడానికి కూడా అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.
రెండు సంవత్సరాలుగా కార్మికుల ప్రధాన సమస్యలైన మెడికల్ బోర్డులు, కార్మికుల సొంతింటి కల, పేర్క్‌పై ఇన్‌కమ్ టాక్స్ రీయింబర్స్‌మెంట్, క్యాడర్ స్కీములు, బకాయిల సమస్యలపై ఒక్కరోజు కూడా రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేయని గెలిచిన సంఘాలు కార్మికులకు న్యాయం చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు.
దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల 12వ వేతన ఒప్పందానికి సంబంధించి జేబీసీసీఐ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా గేట్ మీటింగ్‌లు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ విధులు నిర్వర్తిస్తున్న వందలాది మంది కార్మికులకు వెంటనే మెడికల్ బోర్డులు నిర్వహించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో యూనియన్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టీఎస్ పవన్ కుమార్, ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు నాయిని సైదులు, జాయింట్ సెక్రెటరీ బానోతు రాజేష్ ఓవర్మన్, బి దశరథం, హెచ్ హరీష్, పి రవికుమార్, పి పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# పసిడి ధరలు మళ్లీ పెరుగుదల

## కొనుగోలుదారులకు షాక్

**హైదరాబాద్, మే 8 :** అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావంతో దేశంలో బంగారం ధరలు మరోసారి పెరిగాయి. పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడిగా పసిడిని ఎంచుకుంటుండటంతో ధరలు రోజురోజుకూ ఎగబాకుతున్నాయి. దీంతో బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి భారీ షాక్ తగులుతోంది. దేశీయ మార్కెట్‌లో 24 క్యారెట్ల గ్రాము బంగారం ధర రూ.15,301కు చేరుకోగా, 22 క్యారెట్ల గ్రాము పసిడి ధర రూ.14,026గా నమోదైంది. అలాగే 18 క్యారెట్ల గ్రాము బంగారం ధర రూ.11,476 వద్ద కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,53,160గా ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,40,410గా ఉంది. ఆర్థిక రాజధాని ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,53,010కు చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,40,260గా నమోదైంది. తెలుగు రాష్ట్రాల్లో కూడా బంగారం ధరలు భారీగా పెరిగాయి. హైదరాబాద్, విజయవాడ నగరాల్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,53,010గా ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,40,260కు చేరుకుంది. ఇక వెండి ధరల విషయానికి వస్తే.. ఢిల్లీ, ముంబై నగరాల్లో కిలో వెండి ధర రూ.100 పెరిగి రూ.2,70,100కు చేరుకుంది. అయితే హైదరాబాద్, విజయవాడలో మాత్రం కిలో వెండి ధర రూ.100 తగ్గి రూ.2,74,900గా నమోదైంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం అంతర్జాతీయ మార్కెట్‌లో కొనసాగుతున్న అనిశ్చిత పరిస్థితులు, ద్రవ్యోల్బణ భయాలు, డాలర్ మారకపు విలువల్లో మార్పులు బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ధరలు మరింత పెరిగే అవకాశముందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# స్మార్ట్‌ఫోన్ ధరలకు బ్రేక్

## క్వాల్‌కామ్ కొత్త చిప్‌సెట్లు




**న్యూఢిల్లీ, మే 8 :** టెక్నాలజీ రంగ దిగ్గజం క్వాల్‌కామ్ మధ్యశ్రేణి, తక్కువ ధర స్మార్ట్‌ఫోన్ల కోసం కొత్త తరం చిప్‌సెట్లను విడుదల చేసింది. ఇటీవల స్మార్ట్‌ఫోన్ల ధరలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ కొత్త చిప్‌లు మార్కెట్‌లో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. క్వాల్‌కామ్ విడుదల చేసిన స్నాప్‌డ్రాగన్ 6 జెన్ 5, స్నాప్‌డ్రాగన్ 4 జెన్ 5 చిప్‌సెట్లు మెరుగైన పనితీరు, ఎక్కువ బ్యాటరీ సామర్థ్యం, అధునాతన కనెక్టివిటీ సదుపాయాలను అందిస్తాయని సంస్థ తెలిపింది. ఈ చిప్‌సెట్ల ద్వారా అందుబాటు ధరల్లోనే కృత్రిమ మేధ సాంకేతికతను వినియోగించుకునే స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే అవకాశం ఉంటుందని కంపెనీ వెల్లడించింది. క్వాల్‌కామ్ టెక్నాలజీస్ సీనియర్ ఉపాధ్యక్షుడు క్రిస్ పాట్రిక్ మాట్లాడుతూ.. ప్రస్తుతం చిప్‌ల సరఫరా పరిమితమవడం, పరికరాల తయారీ ఖర్చులు పెరగడం వల్ల మొబైల్ ధరలు అధికమవుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా తక్కువ ఖర్చుతో అధునాతన ఫీచర్లు అందించే చిప్‌సెట్లను రూపొందించినట్లు పేర్కొన్నారు. కొత్త చిప్‌సెట్లతో కెమెరా నాణ్యత, గేమింగ్ అనుభవం, పనితీరు మరింత మెరుగవుతాయని కంపెనీ వెల్లడించింది. ముఖ్యంగా కృత్రిమ మేధ ఆధారిత ఫీచర్లను మధ్యశ్రేణి ఫోన్లలో కూడా అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా ఈ చిప్‌లను అభివృద్ధి చేసినట్లు తెలిపింది. ఇప్పటికే ఒప్పో, రియల్‌మీ, షియామీ వంటి ప్రముఖ స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థలతో క్వాల్‌కామ్ ఒప్పందాలు కుదుర్చుకుంది. దీంతో త్వరలో విడుదలయ్యే కొత్త మోడళ్ల ధరలు కొంత మేర తగ్గే అవకాశముందని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# ధరల పెంపు ప్రకటనతో బ్రిటానియా షేర్ల పతనం

**ముంబై, మే 8 :** దేశీయ ఎఫ్‌ఎమ్‌సీజీ రంగంలోని ప్రముఖ సంస్థ బ్రిటానియా ఇండస్ట్రీస్ తమ ఉత్పత్తుల ధరలను పెంచనున్నట్లు ప్రకటించడంతో కంపెనీ షేర్లు భారీగా పతనమయ్యాయి. 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ధరల పెంపు అమలు చేయనున్నట్లు కంపెనీ మదుపర్లకు వెల్లడించింది. ఈ ప్రకటన తర్వాత మార్కెట్‌లో పెట్టుబడిదారులు అప్రమత్తం కావడంతో బ్రిటానియా షేర్లు దాదాపు 5 శాతం మేర పడిపోయాయి. ప్రస్తుతం కంపెనీ షేరు ధర 4.99 శాతం నష్టంతో రూ.5,524 వద్ద ట్రేడవుతోంది. ముడి సరుకుల ధరలు పెరగడం, ఉత్పత్తి వ్యయాలు అధికమవడం కారణంగానే ధరల పెంపు నిర్ణయం తీసుకున్నట్లు మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అయితే మరోవైపు కంపెనీ ఆర్థిక ఫలితాలు మాత్రం బలంగా నమోదయ్యాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం జనవరి-మార్చి త్రైమాసికంలో బ్రిటానియా నికర లాభం 21.2 శాతం పెరిగి రూ.678 కోట్లకు చేరినట్లు సంస్థ వెల్లడించింది. అంతేకాకుండా అమెరికా-ఇరాన్ యుద్ధ ప్రభావం తమ వ్యాపారంపై పెద్దగా ఉండదని కూడా కంపెనీ స్పష్టం చేసింది. షేర్ హోల్డర్లకు గుడ్‌న్యూస్ చెబుతూ ఈక్విటీ షేర్లపై రూ.90.50 డివిడెండ్ ప్రకటించింది. మొత్తం రూ.407.88 కోట్లను డివిడెండ్ రూపంలో పంపిణీ చేయనున్నట్లు తెలిపింది. ఇక మరో ప్రముఖ ఎఫ్‌ఎమ్‌సీజీ సంస్థ డాబర్ ఇండియా కూడా ఉత్పత్తుల ధరలను పెంచే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ముడి పదార్థాల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో దాదాపు 4 శాతం వరకు ధరల పెంపు ఉండొచ్చని జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

# మారుతి కార్లపై భారీ ఆఫర్లు

## రూ.2 లక్షలకుపైగా రాయితీలు

**న్యూఢిల్లీ, మే 8:** దేశీయ కార్ల తయారీ రంగంలో అగ్రగామిగా కొనసాగుతున్న మారుతి సుజుకీ ఈ నెలలో వినియోగదారులకు భారీ శుభవార్త అందించింది. అమ్మకాలను పెంచడం, కొత్త కొనుగోలుదారులను ఆకర్షించడం లక్ష్యంగా పలు మోడళ్లపై ప్రత్యేక రాయితీలు ప్రకటించింది. కొన్ని వాహనాలపై రూ.2 లక్షలకు పైగా డిస్కౌంట్లు అందుబాటులో ఉన్నట్లు కంపెనీ వెల్లడించింది. కంపెనీ ప్రకటించిన ఆఫర్ల ప్రకారం ఫ్రాంక్స్ మోడల్‌పై రూ.25 వేల వరకు, సెలేరియోపై రూ.27,500, ఈకో స్టార్‌పై రూ.37,500, ఎస్-ప్రెస్సోపై రూ.37,500 వరకు రాయితీలు లభించనున్నాయి. అలాగే సియాజ్, బాలెనో మోడళ్లపై రూ.40 వేల వరకు తగ్గింపు అందిస్తున్నారు. స్విఫ్ట్ సీఎన్‌జీ, జిమ్నీ మోడళ్లపై రూ.45 వేల వరకు, ఇగ్నిస్ బ్లాక్ ఎడిషన్‌పై రూ.50 వేల వరకు ప్రత్యేక ఆఫర్ ప్రకటించారు. ఆల్టో కే10, వ్యాగన్ ఆర్ మోడళ్లపై రూ.52,500 వరకు డిస్కౌంట్ లభించనుంది. బ్రెజ్జాపై రూ.55 వేల వరకు, విక్టోరియా మోడల్‌పై రూ.70 వేల వరకు తగ్గింపు అందిస్తున్నారు. ఇక అత్యధిక రాయితీలు గ్రాండ్ విటారా, ఇన్విక్టో మోడళ్లపై ప్రకటించారు. గ్రాండ్ విటారాపై రూ.1.08 లక్షల వరకు, ఇన్విక్టోపై రూ.2.15 లక్షల వరకు ప్రత్యేక డిస్కౌంట్లు లభించనున్నాయి. పెరుగుతున్న పోటీ నేపథ్యంలో వినియోగదారులను ఆకట్టుకునేందుకు



మారుతి సుజుకీ ఈ భారీ ఆఫర్లను తీసుకొచ్చినట్లు ఆటోమొబైల్ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఈ ఆఫర్లు నగరం, డీలర్‌షిప్, స్టాక్ లభ్యత ఆధారంగా మారే అవకాశం ఉందని కంపెనీ పేర్కొంది.

# 1,100 మంది ఉద్యోగులకు క్లౌడ్‌ఫ్లేర్ షాక్




**అమెరికా, మే 8 :** ప్రపంచ ప్రఖ్యాత సైబర్ భద్రత సంస్థ క్లౌడ్‌ఫ్లేర్ భారీ ఉద్యోగ కోతలను ప్రకటించింది. కృత్రిమ మేధ ఆధారిత కొత్త సాంకేతిక యుగానికి అనుగుణంగా సంస్థను మారుస్తున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా 1,100 మందికి పైగా ఉద్యోగులను తొలగిస్తున్నట్లు వెల్లడించింది. ఇది సంస్థ మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 20 శాతానికి సమానమని సమాచారం. మొదటి త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటించిన అనంతరం ఉద్యోగులకు ఈ విషయాన్ని యాజమాన్యం తెలియజేసింది. అయితే ఇది ఖర్చులు తగ్గించేందుకు తీసుకున్న నిర్ణయం కాదని, భవిష్యత్తులో ఏఐ ఆధారిత వ్యవస్థలకు అనుగుణంగా సంస్థ నిర్మాణాన్ని మార్చే ప్రక్రియలో భాగమని క్లౌడ్‌ఫ్లేర్ సహ వ్యవస్థాపకులు మాథ్యూ ప్రిన్స్, మిషెల్ జాట్లిన్ స్పష్టం చేశారు. గత మూడు నెలల్లో కంపెనీలో ఏఐ వినియోగం 600 శాతానికి పైగా పెరిగిందని వారు వెల్లడించారు. ఇంజినీరింగ్, మానవ వనరులు, ఆర్థిక విభాగాలు సహా దాదాపు అన్ని విభాగాల్లో వేలాది ఏఐ ఏజెంట్ సెషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీంతో సంప్రదాయ పని విధానాల్లో మార్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఉద్యోగుల్లో అనిశ్చితి పెరగకుండా ఉండేందుకు ఒకేసారి ఈ నిర్ణయం తీసుకున్నామని కంపెనీ వెల్లడించింది. తరచూ చిన్నచిన్న కోతలు విధించడం కంటే ఒకేసారి స్పష్టమైన నిర్ణయం తీసుకోవడమే మంచిదని భావించినట్లు తెలిపింది. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని ఉద్యోగ కోతలు ఉండవని కూడా యాజమాన్యం హామీ ఇచ్చింది. ఏఐ ఆధారిత ప్రపంచంలో ఒక ఆధునిక సంస్థ ఎలా పనిచేయాలనే దానిపై కొత్త ప్రమాణాలు సృష్టించడమే తమ లక్ష్యమని క్లౌడ్‌ఫ్లేర్ పేర్కొంది. అలాగే ఉద్యోగాలు కోల్పోయిన వారికి పరిశ్రమలోనే అత్యుత్తమ పరిహార ప్యాకేజీలు అందిస్తున్నట్లు వెల్లడించింది.

## ఇక ఏటీఎం, యూపీఐ ద్వారా

# పీఎఫ్ నగదు

**న్యూఢిల్లీ, మే 8 :** దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఉద్యోగులకు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కీలక శుభవార్త అందించింది. పీఎఫ్ నగదు ఉపసంహరణ ప్రక్రియను మరింత వేగవంతం, సులభతరం చేస్తూ 'ఈపీఎఫ్‌వో 3.0' వ్యవస్థను అమల్లోకి తీసుకురానుంది. ఈ కొత్త విధానంతో సభ్యులు తమ పీఎఫ్ ఖాతాలోని డబ్బులను ఇకపై ఏటీఎం కార్డు లేదా యూపీఐ ద్వారా నేరుగా పొందే అవకాశం కలగనుంది. ప్రస్తుతం పీఎఫ్ డబ్బులు ఖాతాలోకి రావడానికి వారం నుంచి పది రోజుల వరకు సమయం పడుతోంది. అయితే కొత్త సదుపాయం ద్వారా సభ్యులు తమ మొత్తం బ్యాలెన్స్‌లో గరిష్టంగా 50 శాతం వరకు తక్షణమే ఉపసంహరించుకునే అవకాశం ఉంటుంది. అత్యవసర వైద్య ఖర్చులు, కుటుంబ అవసరాల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండానే ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈపీఎఫ్‌వో సభ్యుల కోసం ప్రత్యేకంగా పీఎఫ్ ఏటీఎం కార్డులను జారీ చేయాలని సంస్థ యోచిస్తోంది. ఈ కార్డులు నేరుగా సభ్యుల పీఎఫ్ ఖాతాలకు అనుసంధానమై ఉంటాయి. అలాగే యూఏఎన్‌కు అనుసంధానించిన బ్యాంక్ ఖాతా ద్వారా యూపీఐ సేవలను ఉపయోగించుకునే విధంగా సాంకేతిక మార్పులు చేస్తున్నారు. మే నెలాఖరులోపు ఈ సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశముందని సమాచారం. అయితే ఈ డిజిటల్ సేవలను వినియోగించుకోవాలంటే కొన్ని అర్హతలు తప్పనిసరిగా ఉండాలి. సభ్యుడికి యాక్టివ్ యూఏఎన్ ఉండాలి. కేవైసీ ప్రక్రియ పూర్తై ఉండాలి. ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ వంటి సమాచారం పీఎఫ్ ఖాతాతో అనుసంధానమై ఉండాలి. ఇక కేంద్ర కార్మిక శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈపీఎఫ్‌వో రికార్డు స్థాయిలో




8.31 కోట్ల క్లెయిమ్‌లను పరిష్కరించింది. ఇందులో 71 శాతం అడ్వాన్స్ క్లెయిమ్‌లను కేవలం మూడు రోజుల్లోనే ఆటో విధానంలో క్లియర్ చేయడం విశేషంగా మారింది. అలాగే 1.59 కోట్ల మంది సభ్యులు యజమాని ప్రమేయం లేకుండానే తమ బ్యాంక్ వివరాలను స్వయంగా నవీకరించుకున్నట్లు వెల్లడించారు.

# ఫాస్ట్‌ట్యాగ్ వినియోగదారులకు హెచ్చరిక

## ఈ తప్పు చేస్తే డబుల్ టోల్ ఛార్జీ

**న్యూఢిల్లీ, మే 8 :** ఫాస్ట్‌ట్యాగ్ వినియోగదారులకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కీలక హెచ్చరిక జారీ చేసింది. కొత్త మార్గదర్శకాల ప్రకారం ఫాస్ట్‌ట్యాగ్‌ను సరైన విధంగా ఉపయోగించకపోతే రెట్టింపు టోల్ ఛార్జీలు చెల్లించాల్సి వస్తుందని స్పష్టం చేసింది. తాజా నిబంధనల ప్రకారం వాహనదారులు తమ ఫాస్ట్‌ట్యాగ్‌ను వాహనం ముందు అద్దం లోపలి భాగంలో తప్పనిసరిగా అతికించాలి. ఒకవేళ ఫాస్ట్‌ట్యాగ్ యాక్టివ్‌గా ఉన్నప్పటికీ దానిని చేతిలో చూపించడం లేదా వాహనంలో ఎక్కడైనా ఉంచడం చేసినట్లయితే ఆ ట్యాగ్‌ను బ్లాక్‌లిస్ట్‌గా పరిగణించే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఇలాంటి వాహనాల నుంచి టోల్ ప్లాజాల వద్ద రెట్టింపు టోల్ ఫీజు వసూలు చేయనున్నట్లు వెల్లడించారు. టోల్ బూత్‌ల వద్ద స్కానింగ్ ప్రక్రియ వేగంగా పూర్తవ్వడం, ట్రాఫిక్ రద్దీ తగ్గించడం లక్ష్యంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. టోల్ ప్లాజాల వద్ద అమర్చిన సీసీ కెమెరాలు అద్దంపై ఫాస్ట్‌ట్యాగ్ సరిగా లేకపోయిన వాహనాలను గుర్తిస్తాయని అధికారులు పేర్కొన్నారు. అందువల్ల టోల్ సిబ్బందితో వాగ్వాదాలకు దిగినా ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. ఇకపై నగదు చెల్లింపులపై కూడా కఠిన నిబంధనలు అమల్లోకి వచ్చాయి. ఏప్రిల్ 2026 నుంచి జాతీయ రహదారులపై నగదు ద్వారా టోల్ చెల్లింపులను పూర్తిగా నిలిపివేశారు.




ప్రస్తుతం ఫాస్ట్‌ట్యాగ్ లేదా యూపీఐ ద్వారానే టోల్ చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఫాస్ట్‌ట్యాగ్ పనిచేయకపోతే యూపీఐ ద్వారా చెల్లింపు చేసే సమయంలో అదనంగా 25శాతం ఛార్జీ విధించే అవకాశముందని సమాచారం. అలాగే గుర్తింపు కార్డుల ఆధారంగా టోల్ మినహాయింపుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కూడా కొత్త చర్యలు చేపట్టారు. తరచుగా జాతీయ రహదారులపై ప్రయాణించే ప్రయాణికుల కోసం వార్షిక పాస్ విధానాన్ని కూడా ప్రవేశపెట్టారు. ప్రైవేట్ కార్లకు సంవత్సరానికి రూ.3,075 చెల్లిస్తే 200 ప్రయాణాల వరకు ఈ సదుపాయం వర్తించనుంది.




# చరిత్రను ప్రశ్నిస్తున్న సంజయ్ దత్..

## 'ఆఖ్రీ సవాల్' ట్రైలర్ విడుదల!

బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ప్రధాన పాత్రలో నటించిన 'ఆఖ్రీ సవాల్' మూవీ ట్రైలర్ తాజాగా విడుదలైంది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ అభిజీత్ మోహన్ వారంగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం, భారతదేశ చరిత్రలోని వివాదాస్పదా అంశాలపై రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. మహాత్మా గాంధీ హత్య వెనుక ఆరోపణలు, బాబ్రీ మసీదు కూల్చివేత, మరియు దేశంలో విధించిన ఎమర్జెన్సీ వంటి కీలక చారిత్రక ఘట్టాలను ఈ సినిమాలో ప్రశ్నించినట్లు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. ప్రొఫెసర్ గోపాల్ నద్కర్ణిగా సంజయ్ దత్ చాలా గంభీరమైన పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రంలో అమిత్ సాధ్, సమీరా రెడ్డి, నీతూ చంద్ర మరియు త్రిధా చౌదరి కీలక పాత్రల్లో నటించారు. చాలా కాలం తర్వాత సమీరా రెడ్డి ఈ సినిమాతో వెండితెరకు రీ-ఎంట్రీ ఇస్తుండటం విశేషం. అంతేకాకుండా, ఈ సినిమా వినికిడి లోపం ఉన్న వారి కోసం 'ఇండియన్ సైన్ లాంగ్వేజ్' సపోర్ట్‌తో విడుదల కాబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు.ఈ చిత్రం మే 15న గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.

# తమన్ షేర్ చేసిన తారక్ లుక్ వైరల్..

## 'డ్రాగన్' కోసమేనా ఈ మాస్ అవతార్?



టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానుల్లో ప్రస్తుతం ఒక ఫోటో భారీ చర్చకు దారితీసింది. ప్రముఖ సంగీత దర్శకుడు థమన్ తాజాగా తన సామాజిక మాధ్యమ ఖాతాలో పంచుకున్న తారక్ ఫోటో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. బ్లాక్ అండ్ వైట్‌లో కనిపించిన ఈ స్టైలిష్ చిత్రం అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫోటోలో తారక్ మరింత సన్నగా, స్టైలిష్‌గా కనిపించడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. తడి జుట్టు , ప్రత్యేకమైన గడ్డం , నోట్లో టూత్‌పిక్‌తో కనిపించిన తారక్ అవతార్ అభిమానుల్లో భారీ క్రేజ్ తీసుకొచ్చింది. ఇది మాస్ లుక్‌కు కొత్త నిర్వచనం, తారక్ స్టైల్ మరో స్థాయిలో ఉంది అంటూ అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'డ్రాగన్'లోని లుక్ ఇదేనంటూ ఫ్యాన్స్ మధ్య చర్చ మొదలైంది. అయితే ఈ ఫోటో నిజంగా ఆ సినిమా లుక్‌కే సంబంధించినదా? లేదా అనేది ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. అయినప్పటికీ అభిమానులు మాత్రం ఇదే తారక్ కొత్త అవతార్ అంటూ సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. ఈ ఫోటోను పంచుకున్న తమన్‌కు అభిమానులు ప్రత్యేకంగా ధన్యవాదాలు చెబుతున్నారు. దీంతో మరోసారి తారక్-తమన్ బాండింగ్ టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. వీరిద్దరి కాంబినేషన్‌కు ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు ఉంది. గతంలో బాద్ షా, రామయ్య వస్తావయ్యా, రభస, టెంపర్, అరవింద సమేత వంటి చిత్రాలకు తమన్ సంగీతం అందించారు. ముఖ్యంగా తారక్ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా సంగీతాన్ని అందించడంలో తమన్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ చిత్రాల పాటలు, నేపథ్య సంగీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తమన్ కూడా పలు సందర్భాల్లో తారక్‌పై తన అభిమానాన్ని బహిరంగంగా వ్యక్తం చేశారు. తారక్‌ను "అన్న" అని సంబోధిస్తూ ఆయనపై ఉన్న గౌరవాన్ని వెల్లడించారు. నటుడిగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా తారక్ ఎంతో గొప్ప మనసున్న వ్యక్తి అని పలుమార్లు పేర్కొన్నారు. ప్రత్యేకంగా అరవింద సమేత సినిమా సమయంలో జరిగిన సంఘటనను తమన్ తరచూ గుర్తుచేసుకుంటుంటారు. తండ్రి నందమూరి హరికృష్ణ మరణించిన తర్వాత కూడా షూటింగ్‌కు హాజరై తన వృత్తి పట్ల చూపిన నిబద్ధత తనను ఎంతో కదిలించిందని ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు.

# నా ఎక్స్ బాయ్ ఫ్రెండ్స్ అందరిని చచ్చేంతవరకు లవ్ చేస్తూనే ఉంటా



యాంకర్ విష్ణుప్రియ ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ సబ్‌స్క్రిప్షన్ పెట్టి ఎక్స్ క్లూజివ్ కంటెంట్ అందిస్తా అంటూ తెగ హడావిడి చేసింది. దాంతో వార్తల్లో నిలిచింది. కాగా గతంలో విష్ణుప్రియ ఇచ్చిన ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత, వృత్తి జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది. యాంకర్ విష్ణుప్రియ ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ సబ్‌స్క్రిప్షన్ పెట్టి ఎక్స్ క్లూజివ్ కంటెంట్ అందిస్తా అంటూ తెగ హడావిడి చేసింది. దాంతో వార్తల్లో నిలిచింది. కాగా గతంలో విష్ణుప్రియ ఇచ్చిన ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత, వృత్తి జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను అభిమానులతో పంచుకుంది. తన జీవితంలో సీక్రెట్స్ కు ప్రాధాన్యత ఇస్తానని, కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే ఆధ్యాత్మిక విషయాలపై దృష్టి సారిస్తానని తెలిపింది. మాజీ ప్రియులతో సంబంధాలపై విష్ణుప్రియ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. బ్రేకప్ అయిన తర్వాత కూడా తన మాజీ బాయ్ ఫ్రెండ్స్ తో కాంటాక్ట్ లోనే ఉన్నానని, వారిని చనిపోయే వరకు ప్రేమిస్తూనే ఉంటానని తెలిపారు. ఒకరితో బంధం తెగిపోయినంత మాత్రాన ద్వేషించాల్సిన అవసరం లేదని విష్ణుప్రియ తెలిపింది. బిగ్ బాస్ షో గురించి అడిగినప్పుడు, తెలుగు బిగ్ బాస్‌కు వెళ్లడానికి తాను సిద్ధంగా లేనని, అయితే హిందీ బిగ్ బాస్ అయితే కోట్లు సంపాదించవచ్చు కాబట్టి వెళ్లవచ్చని సరదాగా తెలిపింది. కానీ ఆమె ఆతర్వాత బిగ్ బాస్ షోలో పాల్గొంది. మొదట్లో బిగ్ బాస్ ఇష్టం లేకపోయినప్పటికీ, ఇప్పుడు అది మానసికంగా సవాలు చేసే షో అని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. తన మొట్టమొదటి ముద్దు 17 ఏళ్ల వయసులో కెమెరా ముందు జరిగిందని విష్ణుప్రియ తెలిపింది. సహనటులతో పనిచేస్తున్నప్పుడు ఎప్పుడూ అలాంటి భావనలు కలగలేదని తెలిపింది. క్రీడలతో తనకున్న బలమైన అనుబంధాన్ని విష్ణుప్రియ పంచుకున్నారు. చిన్నప్పటి నుంచి తాను క్రీడాకారిణిని అని, జాతీయ స్థాయి డిస్క్ త్రో క్రీడలకు ఎంపికైనా తల్లి అనుమతించలేదని తెలిపారు. జిల్లా స్థాయి, సౌత్ జోనల్ స్థాయిలో గోల్డ్ మెడలిస్ట్ అనితెలిపింది. క్రీడలు నేర్చుకోవడం వల్ల మెదడుకు కొత్త న్యూరాన్లు ఉత్పత్తి అవుతాయని, అది మెదడును యవ్వనంగా ఉంచుతుందని సైన్స్ పరంగా తెలిపింది. తన కెరీర్‌లో తాను చేసిన పనిపట్ల ఎప్పుడూ సంతృప్తి చెందలేదని, తన విజయం కేవలం అదృష్టం వల్లే అని భావిస్తానని విష్ణుప్రియ తెలిపింది. దర్శకుడు సుకుమార్ నుంచి పుష్ప పాట తర్వాత పొందిన ప్రశంసలు తనకెంతో ప్రత్యేకమని, ఆయన తన పనిని గమనిస్తున్నారని తెలిసి ఆశ్చర్యపోయానని అన్నారు. అఖిల్ అక్కినేని అంటే తనకు పిచ్చి అని, ఆయనతో కలిసి కనీసం ఒక స్పెషల్ సాంగ్ అయినా చేయాలని తన కోరికను వ్యక్తం చేశారు. శ్రీముఖి గురించి మాట్లాడుతూ, ఆమె పట్ల తనకెప్పుడూ ప్రేమనే ఉంటుందని, ఆమె అబ్బాయి అయి ఉంటే పెళ్లి చేసుకునేదాన్ని అని అన్నారు. పరిశ్రమలో పోటీని తాను నమ్మనని, ప్రతి వ్యక్తి ఒక ప్రత్యేకమైన పుష్పం లాంటివాడని, ఎవరితోనూ ఎవరినీ పోల్చలేమని చెప్పింది. నెగటివ్ కామెంట్స్ తనను బాధించవని, కానీ మార్ఫింగ్ వీడియోలు మాత్రం చాలా ఆందోళన కలిగించాయని విష్ణుప్రియ తెలిపింది.

# నా ఫేవరెట్ హీరో ఆయనే.. అందులో దాపరికాలు లేవ్..



నటుడు అజయ్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన సినీ ప్రస్థానం, అభిమాన నటులు, ప్రస్తుత పరిశ్రమ వాతావరణం, అలాగే తన భవిష్యత్ లక్ష్యాల గురించి వివరంగా మాట్లాడారు. ఈ సంభాషణలో అజయ్ తన వ్యక్తిగత, వృత్తిపరమైన దృక్కోణాలను వెల్లడించారు. తెలుగు సినీ పరిశ్రమలోకి కొత్త తరం దర్శకులు అడుగుపెట్టడంపై అజయ్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. వివేక్ ఆత్రేయ, రితేష్ రానా, ఎస్. జైన్, స్వాని, సాయి మార్తాండ్, జగదీష్ వంటి సుమారు ఏడెనిమిది మంది కొత్త డైరెక్టర్లు ఉన్నారని, వారే పరిశ్రమ భవిష్యత్ అని పేర్కొన్నారు. ఈ యువ దర్శకులు తన చిన్నతనంలో తాను నటించిన సినిమాలు చూసి పెరిగినవారని, వారు ఇప్పుడు దర్శకులుగా మారడాన్ని చూస్తుంటే, తాను పరిశ్రమలో ఒక సీనియర్‌గా అనిపిస్తుందని సరదాగా పంచుకున్నారు. అజయ్ తన అభిమాన హీరో గురించి మాట్లాడుతూ, నందమూరి బాలకృష్ణ తన అత్యంత ఇష్టమైన నటుడు అని వెల్లడించారు. చిన్నతనంలో కృష్ణ , ఆ తరువాత చిరంజీవి తన అభిమాన నటులుగా ఉన్నప్పటికీ, తాను పరిశ్రమలోకి వచ్చాక బాలకృష్ణ గారు తన అభిమానాన్ని చూరగొన్నారని తెలిపారు.

# హ్యాబిటాట్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఎంపికైన తెలుగు చిత్రం '23'




ప్రముఖ టాలీవుడ్ దర్శకుడు రాజ్ రాచకొండ తెరకెక్కించిన సామాజిక చిత్రం 23 మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుంది. న్యూఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో జరగనున్న ప్రతిష్ఠాత్మక 'హ్యాబిటాట్ ఫిల్మ్ ఫెస్టివల్ 2026'కు ఈ చిత్రం అధికారికంగా ఎంపికైంది. గతంలో 'మల్లేశం', '8 ఎవీ మెట్రో' వంటి సామజిక చిత్రాలను రూపొందించిన రాజ్ రాచకొండ, ఈసారి వాస్తవ సంఘటనల ఆధారంగా ఒక బలమైన కథతో ప్రేక్షకులను పలకరించనున్నారు. ముఖ్యంగా 1991 చుండూరు ఊచకోత, 1993 చిలకలూరిపేట బస్సు దహనం మరియు 1997 జూబ్లీహిల్స్ బాంబు పేలుళ్లు వంటి యదార్థ సంఘటనల సమాహారంగా ఈ సినిమా రూపొందింది. సామాజిక అశాంతి, కుల వివక్ష మరియు న్యాయ వ్యవస్థలోని లోపాలను చర్చిస్తూనే, ఒక సున్నితమైన ప్రేమకథను ఇందులో చూపించారు. ఇప్పటికే ఈ చిత్రం ప్రతిష్ఠాత్మక 'గద్దర్ స్పెషల్ జ్యూరీ అవార్డు'ను కైవసం చేసుకుని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రంలో తేజ, తన్మయి, పావొన్ రమేష్ మరియు ఝాన్సీ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమా స్క్రీనింగ్ మే 22, 2026న సాయంత్రం 4:00 గంటలకు న్యూఢిల్లీలోని స్టెయిన్ ఆడిటోరియంలో జరగనుంది. ఈ ప్రదర్శనకు ప్రవేశం ఉచితం అయినప్పటికీ, ఆసక్తి గల వారు ఇండియా హ్యాబిటాట్ సెంటర్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని చిత్రబృందం తెలిపింది.



## బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' సునామీ..

## 50 రోజుల్లో సృష్టించిన రికార్డులు ఇవే!

రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో, ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన 'ధురంధర్ 2: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ చిత్రం విజయవంతంగా 50 రోజులు పూర్తి చేసుకుని భారతీయ సినిమా చరిత్రలో కళ్లు చెదిరే రికార్డులను నెలకొల్పింది. మార్చి 19న విడుదలైన ఈ స్పై థ్రిల్లర్, ఏడు వారాలు గడిచినా ఇంకా థియేటర్లలో బలంగా కొనసాగుతోంది. అయితే ఈ సినిమా ఇప్పటివరకు రూ.1791 కోట్ల వసూళ్లను సాధించడంతో పాటు పలు రికార్డులను నమోదు చేసింది. అయితే ఆ రికార్డులు ఏంటి అనేది చూసుకుంటే. బాహుబలి 2 రికార్డ్ బ్రేక్: ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ సినిమాల జాబితాలో 'బాహుబలి 2స (రూ.1,788 కోట్లు) రికార్డును అధిగమించి, 'దంగల్' తర్వాత రెండవ స్థానాన్ని కైవసం చేసుకుంది. రూ. 1000 కోట్ల క్లబ్: భారతదేశంలో రూ.1,000 కోట్ల నెట్ కలెక్షన్ సాధించిన తొలి హిందీ సినిమాగా ధురంధర్ 2 చరిత్ర సృష్టించింది. అలాగే కేవలం 6 రోజుల్లోనే రూ.500 కోట్లు, మొదటి వారంలోనే రూ.1,000 కోట్ల వరల్డ్‌వైడ్ గ్రాస్‌ను అందుకున్న ఏకైక హిందీ చిత్రంగా రికార్డును నెలకొల్పింది. ఆదిత్య ధర్ అద్భుతమైన టేకింగ్, రణ్‌వీర్ సింగ్ పవర్‌ఫుల్ యాక్షన్, మరియు సంజయ్ దత్, అర్జున్ రాంపాల్ వంటి స్టార్ కాస్ట్ ఈ సినిమా విజయానికి ప్రధాన కారణంగా నిలిచాయి.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com